
విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 269 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 5 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 269 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 5 TUESDAY NOVEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం.. 36 మంది మృతి

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పౌరీ జిల్లాలోని నైనిదండా నుంచి నైనితాల్‌లోని రాంనగర్‌కు వెళ్తున్న ఓ బస్సు అల్మోరా వద్ద అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 36 మంది ప్రయాణికులు మృతి చెందగా, మిగిలినవారు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఓవర్‌లోడ్ కారణంగా బస్సు లోయలో పడి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ... మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు చొప్పున ప్రధానమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను ఎయిర్‌లిఫ్ట్ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు, గాయపడిన వారికి రూ. లక్ష చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. ఈ ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలోని సహాయ ప్రాంతీయ రవాణా అధికారి (ఎన్‌ఫోర్స్‌మెంట్)ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## విమానాశ్రయాల కంటే మెరుగ్గా రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ: సీఎం రమేశ్



తిరుపతి (రైల్వే): తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కేంద్ర రైల్వే పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ సీఎం రమేశ్ సారథ్యంలోని స్టడీ టూర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సోమవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సీఎం రమేశ్ మాట్లాడుతూ.. దేశంలో రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రైల్వే స్టేషన్లను విమానాశ్రయాల కంటే మెరుగ్గా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే 50 సంవత్సరాలు పాటు రైల్వే స్టేషన్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. స్టేషన్‌లో పనులను పరిశీలించిన బృందం.. అధికారులకు పలు సూచనలు చేసింది మంగళవారం సికింద్రాబాద్‌లోనూ పనులు పరిశీలించి.. సమావేశం ఏర్పాటు చేసి ఒక నివేదిక రూపొందించి పార్లమెంట్‌కు అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## పోలీసులకు ఎన్నిసార్లు చెప్పాలి..? ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు: డిప్యూటీ సీఎం పవన్

గొల్లప్రోలు (కాకినాడ): గత ఐదేళ్లలో ప్రభుత్వం పనిచేయలేదని.. అందుకే ఆ పరిణామాలను ఇప్పుడు చూస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. సీఎంను చంపేస్తానని బెదిరించిన వ్యక్తిని పోలీసులు ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. ఇళ్లలోకి వెళ్లి మహిళపై అత్యాచారం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు జడ్పీ హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

**క్రిమినల్‌కు కులం, మతం ఉండవు**

“గత ఐదేళ్లలో 30వేల మంది ఆడపిల్లలు అదృశ్యమైతే అప్పటి సీఎం మాట్లాడలేదు. అప్పులు ఎలా వారసత్వంగా వచ్చాయో.. గత ప్రభుత్వ తప్పిదాలూ అలానే వచ్చాయి. అప్పుడు చేసిన నేరాలు, అలసత్వం కూడా ఇప్పటికీ కొనసాగుతోంది. శాంతిభద్రతలు బలంగా అమలు చేయాలని పదేపదే చెప్పాను. శాంతిభద్రతల పరిరక్షణ అనే అలవాటు అధికారులకు తప్పింది. గత ప్రభుత్వంలో పోలీసులు, అధికారులు నియంత్రణ లేకుండా వ్యవహరించారు. ఇవాళ ధర్మబద్ధంగా చేయాలని ప్రాధేయపడుతున్నా మీన మేషాలు లెక్కిస్తున్నారు. పోలీసు అధికారులు ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు. క్రిమినల్‌కు కులం, మతం ఉండవు. ఈ విషయం పోలీసు అధికారులకు ఎన్నిసార్లు చెప్పాలి? ఒకర్ని అరెస్ట్ చేయాలంటే కులం సమస్య వస్తుందట. మూడేళ్ల ఆడబిడ్డను అత్యాచారం చేసి చంపేస్తే కులాన్ని వెనకేసుకొస్తారా?

**విషయాన్ని తెగేదాకా లాగొద్దు**

పోలీసు అధికారులు చదువుకుంది ఐపీఎస్ కాదా? భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) మీకేం చెబుతోంది. క్రిమినల్స్‌ను వెనకేసుకు రావాలని శిక్షాస్మృతి చెబుతోందా? విషయాన్ని తెగేదాకా లాగొద్దు. ఈ ప్రభుత్వానికి సహనం ఎంత ఉందో తెగింపు కూడా అంతే ఉంది. అధికారంలో ఉన్నాం కాబట్టి సంయమనం పాటిస్తున్నాం. ప్రజల ఆవేదనను ఇలా డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నా. శాంతిభద్రతల పరిరక్షణ కీలకమైందని ఎస్పీలు, కలెక్టర్లకు కూడా చెబుతున్నా. ఉన్నతాధికారులు పదేపదే మాతో చెప్పించుకోవద్దు. తప్పులు చేసిన



వారిని నా బంధువు, నా రక్తమని ఎవరైనా చెబితే మడతపెట్టి కొట్టండి. నేను ఎవరినీ వెనకేసుకుని రావడం లేదు. హోంమంత్రిగా అనితకు కూడా చెబుతున్నా.. మంత్రిగా మీరు బాధ్యత వహించండి.

## ఏపీలో టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల




దిల్లీ: ఏపీలో తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేసింది. తూర్పు గోదావరి- పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక కోసం ఈ నెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 18వరకు నామినేషన్లు స్వీకరించి.. 19న నామినేషన్లను పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు నవంబర్ 21గా పేర్కొన్నారు. డిసెంబర్ 5 (గురువారం)న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించి.. డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచ ముఖ్య ఐదు నగరాల్లో ఒకటిగా అమరావతి: మంత్రి నారాయణ





అమరావతి: గత ప్రభుత్వం రాజధాని పేరుతో మూడుముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులను వేగవంతం చేశామని చెప్పారు. ప్రపంచంలోని ఐదు ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా అమరావతి నిలిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడారు. “జులై 24న చీఫ్ ఇంజినీర్లతో సాంకేతిక కమిటీ వేశాం. 2014-19 సమయంలో టెండర్ ఇచ్చిన పనుల గడువు ముగిసింది. పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు 29న నివేదిక ఇచ్చింది. అన్ని పనులకు సంబంధించి డిసెంబర్ చివరిలోగా టెండర్లు పిలవాలని ఆదేశించాం. మూడేళ్లలో పనులు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు. ప్రపంచ బ్యాంకు రూ. 15వేల కోట్ల రుణం ఇస్తుంది. మంత్రులు, జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ. 41 వేల కోట్లకు టెండర్లు పిలుస్తాం. రూ. 30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు మొదలయ్యాయి. నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడతాం. ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కులు పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తాం. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్‌డీఏ ముందుకెళ్తుంది” అని నారాయణ తెలిపారు.

## మహారాష్ట్ర ఎన్నికల వేళ.. డీజీపీపై ఈసీ బదిలీ వేటు..!




ముంబయి: మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డీజీపీపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లను ఆమె ట్యాప్ చేసి సమాచారాన్ని భాజపాకు చేరవేశారంటూ ప్రతిపక్షాలు ఈసీకి ఫిర్యాదు చేయడమే అందుకు కారణం. ఈమేరకు సంబంధిత వర్గాలు సమాచారం వెల్లడించాయి. మహాయతి కూటమి, మహా వికాస్ అఘాడీలపై డీజీపీ రష్మీ శుక్లా పక్షపాతం వహిస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. గత ప్రభుత్వ హయాంలో నేతల ఫోన్లను ట్యాప్ చేశారని.. నేతలు ఏం చేయబోతున్నారనేది తెలుసుకొని ఆ సమాచారాన్ని ప్రస్తుత డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు చేరవేశారంటూ శివసేన (యూబీటీ) నేత సంజయ్‌రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమెను ‘భాజపా డీజీపీ’గా పేర్కొన్నారు. ఆమె కాషాయ పార్టీతో కలిసి పనిచేస్తున్నారని.. ఇలాంటి పోలీసులు ఉంటే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సరిగ్గా నిర్వహించలేమని ఆరోపించారు. ఈ విషయంపై ఎంవీఏలోని పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రతిపక్షాలపై రాజకీయ హింస పెరిగిందని.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించాయి. ఆమెను తొలగించాలని లేఖలో కోరాయి. దీనిపై ఈసీ స్పందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. తమ విధులను నిర్వహించడంలో పార్టీలకతీతంగా భావించేలా చూడాలన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి ఫిర్యాదుల మేరకు డీజీపీని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆమె తదుపరి అర్హత కలిగిన ముగ్గురు ఐపీఎస్ అధికారుల పేర్లను పంపించాలని సీఎస్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా.. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఓటింగ్ జరగనుంది. 23న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర డీజీపై ఈసీ బదిలీ వేటువేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.


## ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ పెంపు



అమరావతి: దేశంలో ఉత్తమ క్రీడా విధానంగా ఏపీ నూతన క్రీడా పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు లక్ష్యాలతో పాలసీకి రూపకల్పన చేయాలని సూచించారు. రాష్ట్రంలో నూతన క్రీడా విధానంపై చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఒలింపిక్స్, ఆసియా గేమ్స్ విజేతలకు ఇచ్చే ప్రోత్సాహకం భారీగా పెంచాలని నిర్ణయించారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం గెలిస్తే ఇచ్చే ప్రోత్సాహకం రూ. 75 లక్షల నుంచి రూ. 7 కోట్లకు పెంచాలని ఆదేశించారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్ విధానంతో నూతన క్రీడా పాలసీకి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఏసియన్ గేమ్స్‌లో పాల్గొన్న వారికి రూ. 10 లక్షలు ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ. 50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ. 35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ. 25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ. 10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ. 5 లక్షలు, కాంస్య పతకం సాధించిన వారికి రూ. 3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదించారు.

# మానవత్వానికి మరో పేరుగా నిలచిన బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి


- *నిస్సహాయత కుటుంబానికి ఆర్థిక సాయం, ఉద్యోగ భద్రత*
- *15 రోజుల వ్యవధిలోనే అర్జీ పరిష్కారం పై బాధితులు ఆనందోత్సవం*
- *కలెక్టర్ కు చిరుకానుకతో చిరునవ్వుతో కృతజ్ఞతలు*



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 04: బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మానవత్వం చాటుకున్నారు. పుట్టెడు దుఃఖంతో గర్భశోకంతో నిండిపోయిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓ తల్లి మొహంలో కలెక్టర్ చిరునవ్వు తెప్పించిన సంఘటన కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కనిపించింది. కుటుంబానికి ఆధారమైన కొడుకు ఉద్యోగం చేస్తూ అకస్మాత్తుగా మృతి చెందిన కుటుంబానికి కలెక్టర్ అండగా నిలిచారు. కుటుంబ ఆర్థిక భారాన్ని మోసే కుమారుడు చనిపోవడంతో కుటుంబ పోషణ జరగక అల్లాడుతున్న కుటుంబానికి 15 రోజుల వ్యవధిలోనే రూ .5 లక్షల ఆర్థిక సహాయం అదే కుటుంబంలోని ఓ వ్యక్తికి ఉద్యోగ భద్రత కల్పించి బాసటగా నిలిచారు. వివరాల్లోకి వెళితే కర్లపాలెం మండలం పేరలి పంచాయతీ పాత పాలెం కు చెందిన దోమతోటి విజయమ్మ కుమారుడు సందీప్ విద్యుత్ శాఖ లైన్ మాన్ కి సహాయకుడిగా పనిచేస్తూ విద్యుత్ షాక్ తగిలి 2022 నవంబర్ నెలలో మృతి చెందాడు. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారుడు మృతి చెందడంతో కుటుంబం అంతా ఆర్థిక భారంతో కృంగిపోయింది. బ్రతకటం కష్టంగా మారడంతో పాటు ఆర్థిక సమస్యలు రోజురోజుకి వెంటాడుతున్నాయి. సహాయం కోసం స్పందనలో అనేక అర్జీలు ఇచ్చి విన్నవించుకున్నా ఫలితం శూన్యం. ఈ నేపథ్యంలో 15 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ జే వెంకట మురళికి విజయమ్మ తన ధీన గాధ చెప్పుకుంటూ అర్జీ అందజేశారు. మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విద్యుత్ శాఖలో పనిచేస్తున్న తన స్నేహితునికి విషయం చెప్పి ఆర్థిక సాయం అందించాలని కోరారు. 15 రోజుల వ్యవధిలోనే విజయమ్మ కుటుంబానికి రూ. 5 లక్షల నగదు ఆర్థిక సాయం అందించి ఉద్యోగ భద్రత కల్పించారు. దీంతో ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేవు. బ్రతుకు భారంగా దిన దిన గండంగా గడుస్తున్న వారి కుటుంబానికి కొండంత అండగా కలెక్టర్ వెంకట మురళి నిలిచారని ఆనందాన్ని పంచుకుంటున్నారు. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వెంకట మురళికి కృతజ్ఞతగా చిరుకానుకను అందించి వారి ఆనందాన్ని పంచుకున్నారు. మానవత్వంతో కలెక్టర్ చూపిన చొరవ అందించిన సహకారం మరువలేనివని జిల్లా కలెక్టర్ కు ప్రశంసలు వెలివెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ విధి నిర్వహణలో కచ్చితత్వం ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు.



# ఏపీలో ప్రత్యక్షమైన అఘోరీ.. కారును నిలపకుండా శ్రీశైలం వైపు ప్రయాణం



అమరావతి : గత కొద్ది రోజుల క్రితం సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో ఆత్మార్పణం చేసుకుంటానని ప్రకటన చేసిన అఘోరీ ఇవాళ ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యక్షమైంది. ఆత్మకూరులో అఘోరీ కారును గుర్తించిన స్థానికులు.. గుమిగూడారు. దీంతో అఘోరీ కారును ఆపకుండా వెళ్లిపోయే ప్రయత్నం చేయగా.. కొందరు స్థానికులు కారును వెంబడించి ఆపాలని కోరారు. అయినా సరే కారును నిలపకుండా శ్రీశైలం రహదారి మీదుగా వెళ్లింది. దీంతో స్థానికులు నిరాశతో వెనుదిరిగారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కాగా సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ధ్వంసం జరగగా.. దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ గుడిలో ఆత్మార్పణం చేసుకుంటానని ప్రకటన చేసింది. దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని, ఆమె ఇంటికి తరలించారు. అక్కడి నుంచి ఆమె మహారాష్ట్ర వెళ్లినట్టు తెలిసింది.

# ఆ బిల్లుకు మద్దతు ఇవ్వం.. ఎన్డీఏకు టిడిపి ఝలక్.. మోడీ ప్రభుత్వానికి ఇరకాటం తప్పదా?



అమరావతి: టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో తాము ఎన్డీఏ కూటమి నుంచి బయటికి రాబోమని స్పష్టం చేశారు. ఇక జెడి యు నేత నితీష్ కుమార్ సైతం కూడా అలాంటి ప్రకటనే చేశారు. ఫలితంగా మోడీ ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు. అయితే అటు జేడీయు, ఇటు టిడిపితో హాయిగా ప్రయాణం సాగిస్తున్న ఎన్డీఏ కూటమికి.. అనుకోని షాక్ తగిలింది. టిడిపి నేత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అలాంటి పరిస్థితినే కల్పిస్తున్నాయి. కడప జిల్లాకు చెందిన టిడిపి నాయకుడు నవాబ్ జాన్ అమీర్ బాబు చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాలనే కాదు, దేశ రాజకీయాల్లోనూ చర్చకు దారితీస్తున్నాయి.


**మద్దతు ఇచ్చేది లేదు..**

టిడిపి ప్రస్తుతం ఇండియా కూటమిలో ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లులకు టిడిపి కచ్చితంగా మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కేంద్రం తాజాగా వక్ఫ్ సవరణ బిల్లును తీసుకురానుంది. అయితే దీనిపై టిడిపి నేత నవాబ్ జాన్ స్పందించారు.."ఈ బిల్లును చంద్రబాబు వ్యతిరేకిస్తున్నారు. ఈ సవరణ బిల్లు సరికాదని అంటున్నారు. చంద్రబాబు ఉదార స్వభావం ఉన్న వ్యక్తి. ఆయన అన్ని మతాలను సమానంగా చూస్తారు. వక్ఫ్ బోర్డు ముస్లింలకు చెందింది. అందులో సభ్యులు కూడా ముస్లింలు మాత్రమే ఉండాలి. వక్ఫ్ సవరణ బిల్లును అందరు వ్యతిరేకించాలి. డిసెంబర్ 15న ఆంధ్రప్రదేశ్ లో జమియత్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుంది. దానికి చంద్రబాబు హాజరవుతారని" నవాబ్ వ్యాఖ్యానించారు. ఐతే ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనంగా మారాయి. దీనిపై టిడిపి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

**ప్రమాదకరమైనది**

వక్ఫ్ సవరణ బిల్లు సరికాదని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇప్పటికే ప్రకటించింది. వక్ఫ్ చట్టాలను మార్చడం సరికాదని స్పష్టం చేసింది.. ఈ బిల్లు చట్టం గా రూపాంతరం చెందితే మసీదుల నుంచి మొదలు పెడితే మదర్సాల వరకు ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేసింది.. అయితే ఈ బిల్లును కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే అనేక పార్టీలు దీనిని నేర్పించాయి. క్రమంలో కేంద్రం జగదాంబికా పాలు ఆధ్వర్యంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీని నియమించింది.. ఇందులో పార్లమెంటు నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి పది మంది ఉన్నారు. అయితే ఈ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఇప్పటివరకు 90 లక్షలకు పైగా సూచనలు ఈ మెయిల్ ద్వారా వచ్చాయి. ఇక ఈ సవరణ బిల్లు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ దేశం నుంచి పలు రాష్ట్రాలలో ప్రకటిస్తుంది. నవంబర్ 9న అస్సాం రాష్ట్రం నుంచి పర్యటనకు శ్రీకారం చుడుతుంది. నవంబర్ 11న ఒడిశాలో సమావేశం అవుతుంది. కోల్ కతా, లక్నో, పాట్నాలో కూడా ఈ బృందం పర్యటన సాగిస్తుంది.

# పసిడి ప్రియులకు అదిరిపోయే వార్త..తగ్గిన బంగారం ధర..వెండి ధర ఎంతుందంటే ?



అమరావతి: బంగారం ధరలు నేడు స్వల్పంగా తగ్గాయి. దీపావళి దసరా ఫెస్టివల్ ముగిసిన సందర్భంగా నగల దుకాణాల్లో కొద్దిగా సందడి తగ్గింది. నవంబర్ 4వ తేదీ సోమవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 80,850 రూపాయలుగా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 74,100 రూపాయాలుగా ఉంది. బంగారం ధరలు ఇప్పటికీ కూడా ఆల్ టైం రికార్డ్ స్థాయికి సమీపంలోనే ఉంటున్నాయి. అయితే భవిష్యత్తులో బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి ప్రధాన కారణము బంగారం నుంచి లాభాలను స్వీకరించేందుకు ఇన్వెస్టర్లు ట్రై చేయడమే ఒక కారణంగా చెబుతున్నారు. గత కొన్ని వారాలుగా బంగారం ధర కంటిన్యూగా పెరుగుతూనే ఉంది. ఈ రేంజ్ లో కొద్దిగా రిలీఫ్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎందుకంటే ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులను తగ్గించి లాభాలను స్వీకరించే అవకాశం ఉందని చెప్తున్నారు. దీంతో బంగారం ధరలు కొద్దిగా తగ్గే అవకాశం కనిపిస్తోంది. అయితే భవిష్యత్తులో మాత్రం బంగారం ధర పెరిగే అవకాశం ఉందని 2025 సంవత్సరం నాటికి ఒక లక్ష రూపాయలు దాకే అవకాశం ఉంటుందని చెప్తున్నారు. దీనికి ప్రధాన కారణం అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో నెలకొన్న సందిగ్ధత అని చెప్తున్నారు. అయితే బంగారం ధరలు భవిష్యత్తులో భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఎవరైతే బంగారం పై పెట్టుబడి పెడతారో వారికి మాత్రం లాభాలు అందించే అవకాశం ఉందని చెప్తున్నారు. . అయితే బంగారం పై పెట్టుబడి పెట్టే వారికి సరైన పద్ధతి ఫిజికల్ బంగారం కొనుగోలు చేయడం కాదని మాత్రం సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సావరిన్ గోల్డ్ బాండ్స్ స్కీం వంటి వాటిలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మీకు మంచి రాబడి వచ్చే అవకాశం ఉంటుందని, నిపుణులు చెబుతున్నారు. అలాగే ఎవరైతే ఆభరణాల కోసం బంగారం కొనుగోలు చేస్తారో వారు చాలా జాగ్రత్తగా ఉండాలని, ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో హాల్ మార్క్ విషయంలో కచ్చితంగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఎటు చూసినా లడ్డూలే.. కాశీ విశ్వనాథుడు, అన్నపూర్ణమ్మ ఆలయాల్లో 'అన్నకూట్'



అమరావతి: ఉత్తరప్రదేశ్ వారణాసిలోని కాశీ విశ్వనాథుడు, అన్నపూర్ణ ఆలయాల్లో అన్నకూట్ మహోత్సవం నవంబరు 2న ఘనంగా జరిగింది. దానికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అన్నకూట్ అంటే సమృద్ధిగా ఉండే ఆహార ధాన్యాలు. ఈ పండుగ ప్రజల శ్రేయస్సు, భక్తికి ప్రతీక. ఈ వేడుకల్లో భాగంగా వివిధ స్వీట్లు, లడ్డూలు, రుచికర వంటకాలు సహా 56 రకాల నైవేద్యాలను శివుడు, అన్నపూర్ణాదేవీకి భక్తజనులు సమర్పించారు. అన్నపూర్ణా దేవి ఆలయంలో ఒక్కో గోడను 21 క్వింటాళ్ల లడ్డూలతో అలకరించారు. మాతా ఆలయ అలంకరణకు మరో 8 క్వింటాళ్ల లడ్డూను వాడారు. కాశీ విశ్వనాథుడి గుడిని 8 క్వింటాళ్ల లడ్డూలతో అందంగా తీర్చిదిద్దారు. మొత్తం మీద అన్నకూట్ మహోత్సవం వేళ అన్నపూర్ణ ఆలయానికి 511 క్వింటాళ్లు, విశ్వేశ్వరుని ఆలయానికి 14 క్వింటాళ్ల నైవేద్యంను భక్తులు అందజేశారు. పూజలన్నీ ముగిసిన తర్వాత భక్తులకు ఈ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈసారి అన్నకూట్ మహోత్సవం కోసం దసరా నవరాత్రుల టైం నుంచే ఏర్పాట్లు మొదలయ్యాయి. అన్నపూర్ణ దర్బార్?లో దాదాపు 85 మంది సిబ్బంది ప్రసాదాన్ని తయారు చేశారు. 40 రకాల స్వీట్లు, 17 రకాల నైవేద్యాలను రెడీ చేసి అందించారు. అన్నకూట్ సందర్భంగా కాశీ అన్నపూర్ణమ్మ దర్శనానికి అక్టోబరు 29 నుంచే భక్తులను అనుమతించారు. ఏటా కార్తీక మాసంలోని శుక్ల పక్ష ఏకాదశి నాడు అన్నకూట్ పండుగను సెలబ్రేట్ చేస్తారు. ఏటా దీపావళి తర్వాతి రోజున గోవర్ధన్ పూజ నాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. దీపావళి మరుసటి రోజే శివుడు కాశీకి వచ్చాడని భక్తులు విశ్వసిస్తారు. శివుడికే అన్నపూర్ణాదేవీ భిక్ష వేశారని అంటారు. కాశీలో ప్రజలు ఎవరూ ఆకలితో ఉండకుండా అన్నపూర్ణ దేవి చూసుకుంటుందని నమ్ముతారు. అందుకే దీపావళి తర్వాతి రోజున వారణాసిలో అన్నకూట్ నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది.

# పోలింగ్‌కు ముందు స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ హవా: అట్లాస్ ఇంటెల్ పోల్స్‌లో వెల్లడి

న్యూఢిల్లీ : ఎన్నికలకు కొన్ని గంటల ముందు కీలకమైన స్వింగ్ స్టేట్స్‌లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పుంజుకొన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈమేరకు అట్లాస్ ఇంటెల్ తాజా పోల్స్ గణాంకాలు చెబుతున్నాయి. మొత్తం మీద 48శాతం మంది ట్రంప్‌నకు అనుకూలంగా ఉన్నారని.. ఇది కమలాహారిస్‌కు లభించిన మద్దతు కంటే 1.8 శాతం అధికమని సర్వేలో తెలిపింది. నవంబర్‌లోని తొలి రెండ్రోజుల్లో ఈ సర్వేను నిర్వహించారు. మరోవైపు ట్రంప్ కూడా కీలకమైన స్వింగ్ స్టేట్స్, బ్యాటిల్‌గ్రౌండ్ స్టేట్స్‌లోనే తన చివరిదశ పోలింగ్ ప్రచారాన్ని నిర్వహించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను ఇవే శాసించనున్నాయి. ఇక స్వింగ్ స్టేట్స్‌గా పేరున్న అరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్‌లలో ట్రంప్ హవానే ఉన్నట్లు సర్వే పేర్కొంది. అరిజో నాలో 51.9 శాతం, నెవడాలో 51.4, నార్త్ కరోలినాలో 50.4 శాతం ట్రంప్‌నకు మద్దతు పలికినట్లు వెల్లడించింది. అమెరికా ఎన్నికల ఫలితాలను మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయి స్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్‌గా అభివర్ణిస్తారు. 1980 నుంచి రిపబ్లికన్లు విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అం టారు. ఇక 1992 నుంచి డెమోక్రాట్ల పక్షాన నిలిచిన వాటిని బ్లూ స్టేట్స్‌గా అభివర్ణిస్తారు. వీటిల్లో ఫలితాలు ఎప్పుడూ అంచనా లకు అనుకూలంగానే ఉంటాయి. ఇక స్వింగ్ స్టేట్స్‌లో ఇరుపా ర్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతుంటాయి. ఎవరు గెలి చినా ఇక్కడ స్వల్ప మెజార్టీతోనే గట్టెక్కుతారు. 2020 ఎన్ని కల్లో కీలకమైన అరిజోనాలో బైడెన్ కేవలం 10,000 మెజార్టీతో విజయం సాధించారు. ఇదే రాష్ట్రాల్లో అక్టోబర్ 29న రాయి టార్స్-ఇప్సాస్ సర్వేలో డెమోక్రాట్లు ముందంజలో ఉన్నట్లు తేలింది.

# ఏపీలో రూ.1.40 లక్షల కోట్ల పెట్టుబడులు - మంత్రి లోకేశ ఒక్క జూమ్ కాల్‌తో..



అమరావతి:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు ప్రముఖ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రంలో రూ.1.40 లక్షల కోట్ల వ్యయంతో స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు AM/NS (ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్) సిద్ధంగా ఉన్నట్లు టీడీపీ ట్వీట్ చేసింది. ఈ రెండు సంస్థలు జాయింట్ వెంచర్గా 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్టును అనకాపల్లి జిల్లాలో ప్రారంభిస్తాయని పేర్కొంది. ఆర్సెలార్ మిట్టల్ సీఈవో ఆదిత్య మిట్టల్తో మంత్రి నారా లోకేశ్ జూమ్ కాల్లో మాట్లాడగా.. ఈ ఒప్పందం కుదిరినట్లు ట్వీట్ చేసింది. జూమ్ కాల్లో ఒక నిర్ణయం.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ మారిపోనుందని పేర్కొంది. '%యావీ/చీూ% ఇండియా భారతదేశంలోని ఉక్కు విభాగంలో ఒక పరిశ్రమ దిగ్గజం. ప్రపంచంలోనే అతిపెద్ద ఉక్కు ఉత్పత్తి సంస్థ అయిన ఆర్సెలోర్ మిట్టల్, జపాన్లోని ప్రముఖ ఉక్కు కంపెనీ అయిన నిప్పాన్ స్టీల్ సంయుక్త వెంచర్. ఆర్సెలోర్ మిట్టాల్ అమెరికా, యూరోప్, ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో.. 60 కంటే ఎక్కువ దేశాల్లో విస్తరించింది.' అని తెలిపింది. కాగా, ఉక్కు దిగ్గజాల అతి పెద్ద గ్రీన్ ఫీల్డ్ పెట్టుబడుల్లో ఇది ఒకటి. ఈ ప్లాంట్ గుజరాత్ హజీరా ప్లాంట్ కంటే పెద్దదని తెలుస్తోంది.

**2 దశల్లో పెట్టుబడి**

ఈ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో రూ.80 వేల కోట్ల పెట్టుబడితో ఏడాదికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో బ్లాస్ట్ ఫర్నేస్ స్టీల్ ప్లాంట్ను నక్కపల్లిలో ఏర్పాటు చేస్తారు. ఈ క్రమంలో సంస్థ 2,600 ఎకరాల భూమిని కోరినట్లు తెలుస్తోంది. అటు, రెండో దశలో రూ.60 వేల కోట్ల పెట్టుబడితో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు ఉత్పత్తి పెంచనున్నారు. ఇందు కోసం సంస్థ అదనంగా 2 వేల ఎకరాల భూమిని కోరుతున్నట్లు తెలుస్తోంది. కాగా, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ పక్కన దాదాపు 1800 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. దీన్ని పరిశీలించాలని ప్రభుత్వ వర్గాలు కంపెనీ ప్రతినిధులకు సూచించినట్లు సమాచారం.

**85 వేల మందికి ఉపాధి**

అంతా అనుకున్నట్లు జరిగితే 2029 నాటికి స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తి ప్రారంభించడానికి కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వం మాత్రం అంతకంటే ముందుగానే ఉత్పత్తి ప్రారంభించాలని కోరుతోంది. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా 25 వేల మందికి, పరోక్షంగా 60 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఒడిశా, ఛత్తీస్ గఢ్ నుంచి ముడి ఖనిజాన్ని పైపులైన్ల ద్వారా ఇక్కడకు తీసుకొచ్చి స్టీల్ ఉత్పత్తి చేసే అవకాశం ఉందని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. కాగా, ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగానే మంత్రి నారా లోకేశ్ పెట్టుబడులను తీసుకొచ్చేలా శ్రమిస్తున్నారు.

# మరో 2 రోజుల్లోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేస్తోంది.. జిల్లాల వారీ ఖాళీలు ఇవే!




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరో రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం జారీచేయనుంది. ఇప్పటికే నవంబరు 6వ తేదీన ఉద్యోగ ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ ప్రటకన విడుదల చేసింది. ఆ లోపు ఎలాంటి న్యాయ వివాదాలు లేకుండా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని విద్యాశాఖ జాగ్రత్తలు తీసుకుంటుంది. ఈ డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) పోస్టులు 6,371, స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ) పోస్టులు 7725, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) పోస్టులు 1781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) పోస్టులు 286, ప్రిన్సిపల్ పోస్టులు 52, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు (పీఈటీ) 132 వరకు ఉన్నాయి. ఇక టెట్ ఫలితాలు ఈ రోజు మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా వెలువడనున్నాయి. దాదాపు 4 లక్షల మంది అభ్యర్ధులు ఈ సారి టెట్‌కు హాజరయ్యారు. ఎంత మంది ఉత్తీర్ణత పొందుతారనేది వేచి చూడాలి. ఇక జగన్ సర్కార్ హయాంలో జరిగిన టెట్ పరీక్షతో పోల్చితే ఇటీవల జరిగిన టెట్ పరీక్షలు మరింత కఠినంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంత మంది ఉత్తీర్ణత సాధిస్తారనేది ఉత్కంఠగా మారింది. టెట్ ఫలితాలు వచ్చాక 2వ రోజే డీఎస్సీ ప్రకటన ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు నవంబర్ 6వ తేదీన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. జిల్లాల వారీగా ఖాళీల వివరాలకు సంబంధించి జిల్లాల వారీగా రోస్టర్ వివరాలు సమర్పించాలని ఇటీవల పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. నోటిఫికేషన్ వెలువడిన 4 నెలల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**జిల్లాల వారీగా ఖాళీల వివరాలు ఇవే..**

శ్రీకాకుళం జిల్లాలో పోస్టులు: 543
విజయనగరం జిల్లాలో పోస్టులు: 583
విశాఖపట్నం జిల్లాలో పోస్టులు: 1,134
తూర్పుగోదావరి జిల్లాలో పోస్టులు: 1,346
పశ్చిమ గోదావరి జిల్లాలో పోస్టులు: 1,067
కృష్ణా జిల్లాలో పోస్టులు: 1,213
గుంటూరు జిల్లాలో పోస్టులు: 1,159
ప్రకాశం జిల్లాలో పోస్టులు: 672
పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో పోస్టులు: 673
చిత్తూరు జిల్లాలో పోస్టులు: 1,478
వైఎస్సార్ కడప జిల్లాలో పోస్టులు: 709
అనంతపురం జిల్లాలో పోస్టులు: 811
కర్నూలు జిల్లాలో పోస్టులు: 2,678

వీటితో పాటు గురుకుల, ఆదర్శ పాఠశాలలు, బీసీ, గిరిజన పాఠశాలల్లో 2,281 వరకు ఖాళీలు ఉన్నట్లు సమాచారం.

# మళ్లీ మీరు దాడి చేస్తే ఇజ్రాయెల్‌ను మేం నియంత్రించలేం

వాషింగ్టన్: ఇజ్రాయెల్ దాడికి తీవ్రంగా స్పందిస్తామని ఇరాన్ సుప్రీంనేత అయాతుల్లా అలీ ఖమేనీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికా స్పందించింది. ఇరాన్ సంయమనం పాటించాలని సూచించింది. ప్రతిదాడికి పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. అణు, చమురు క్షేత్రాలపై దాడి చేయకుండా ఇజ్రాయెల్‌ను నిరోధించామని, టెహ్రాన్ ప్రతిదాడికి పాల్పడితే టెల్ అవీవ్‌ను తాము నియంత్రించలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్‌కు అమెరికా అధికారులు సందేశం పంపినట్లు యాక్సియోస్ న్యూస్ వెబ్‌సైట్ పేర్కొంది. "ఇజ్రాయెల్‌ను నియంత్రించలేమని ఇరానియన్లకు చెప్పాం. గత దాడిలోలా కొన్ని ప్రాంతాలకే మేం ఇజ్రాయెల్‌ను పరిమితం చేయలేం" అని ఓ అమెరికా అధికారిని ఉటంకిస్తూ తెలిపింది. స్విస్ మధ్యవర్తులతో టెహ్రాన్‌కు ఈ సందేశాన్ని అమెరికా పంపినట్లు వెబ్‌సైట్ పేర్కొంది. గత నెల 26న సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ భారీస్థాయిలో ఇరాన్‌పై దాడి చేసిన సంగతి తెలిసిందే. టెహ్రాన్ సహా పలు ప్రావిన్సుల్లో రాడార్ వ్యవస్థలను, క్షిపణులు, డ్రోన్లను తయారుచేసే కేంద్రాలను ధ్వంసం చేసింది.

**పశ్చిమాసియాకు చేరుకున్న బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు**

అమెరికాకు చెందిన బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్ బాంబర్లు పశ్చిమాసియాకు చేరుకున్నాయి. అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ప్రకటించింది. "మినాటో ఎయిర్ బేస్‌లోని ఐదో బాంబ్ వింగ్‌కు చెందిన బి-52 స్ట్రాటజిక్ బాంబర్లు ఇప్పుడే సెంట్రల్ కమాండ్ ఏరియాకు చేరుకున్నాయి" అని సెంట్ కామ్ ఎక్స్‌లో పోస్టు చేసింది. వీటితోపాటు ఫైటర్ జెట్లు, ట్యాంకర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిసైల్స్ కూడా తరలించింది.

# నామినేటెడ్ పదవుల రెండో జాబితా సిద్ధం - దక్కేది వీరికే..!



అమరావతి : ఏపీలో మూడు పార్టీల నేతల్లో ఉత్కంఠ పెరుగుతోంది. నామినేటెడ్ పదవుల రెండో జాబితా కసరత్తు తుది దశకు చేరింది. తొలి విడత జాబితాలో తమకు అవకాశం దక్కుతుందని భావించి.నిరాశ చెందిన వారు ఇప్పుడు రెండో లిస్టు కోసం వెయిట్ చేస్తున్నారు. మూడు పార్టీల నుంచి పోస్టుల కోసం పెద్ద సంఖ్యలో పోటీ ఉంది. పవన్ తమ పార్టీ నుంచి పదవులు ఇవ్వాల్సిన వారి జాబితా సీఎం చంద్రబాబుకు అందించారు. దీంతో, ఏ క్షణమైనా రెండో విడత నామినేటెడ్ పదవులు ప్రకటించే అవకాశం ఉంది.నామినేటెడ్ పోస్టుల కోసం కూటమి లోని మూడు పార్టీల నుంచి పోటీ పెరుగుతోంది. టీడీపీ నుంచే దాదాపు 30 వేల మంది తమకు పోస్టులు ఇవ్వాలంటూ అధినాయకత్వానికి వినతులు ఇచ్చారు. జనసేన, బీజేపీ నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర స్థాయి పదవులతో పాటుగా జిల్లాలో ఉన్న పోస్టుల పైన ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారు. రాష్ట్ర స్థాయిలో దాదాపుగా 150 వరకు ఛైర్మన్ పదవులు ఉన్నాయి. అదే విధంగా ఆలయాల పాలక మండళ్లు సభ్యుల సంఖ్య దాదాపు 1600 వరకు ఉన్నాయి. వీటిని మూడు పార్టీలకు పంపకాలు చేసే విధంగా ఇప్పటికే ఒక ఫార్ములా సిద్ధం చేసారు. దీంతో.. రెండు వేల వరకు పదవులు ఇచ్చే అవకాశం ఉంది.ఇప్పటికే చేసుకున్న ఒప్పందం ప్రకారం మొత్తం నామినేటెడ్ పదవుల్లో జనసేన - బీజేపీకి దాదాపు 20 శాతం మేర పదవులు దక్కనున్నాయి. తొలి జాబితాలో 20 పదవులు ఖరారు చేయగా, వాటిలో జనసేనకు 3, బీజేపీ 1 దక్కాయి. అయితే, పదవులు ఆశిస్తున్న వారు తమకు ఛైర్మన్ హోదా కట్టబెట్టాలని పార్టీలోని ముఖ్య నాయకత్వం ద్వారా ఒత్తిడి చేస్తున్నారు. తొలి జాబితాలో డైరెక్టర్ల పదవులు కేటాయించిన వారు తమకు అవసరం లేదంటూ లేఖలు రాసారు. వారిలో శిష్టా లోహిత్, సప్తగిరి ప్రసాద్ వంటి కొందరు నేతలు ఉన్నారు. ఇక, టీటీడీ బోర్డు కూర్పు ద్వారా తమ ఎంపిక విధానం ఎలా ఉంటుందో పార్టీ ఇప్పటికే స్పష్టత ఇచ్చింది.పార్టీ ఇస్తున్న సంకేతాల మేరకు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కోసం కష్ట నష్టాలు భరించిన వారికే ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. కేసుల్లో ఉన్నవారితో పాటుగా, నాడు అధికార పార్టీ దాడులకు గురైన వారికి తొలి ప్రాధాన్యత ఇస్తామని తేల్చి చెబుతున్నారు. సుదీర్ఘ కాలం పార్టీ కోసం పని చేసిన వారికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో అన్ని ప్రాంతాలను పరిగణలోకి తీసుకుంటూ సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపిక ఉంటుందని పార్టీ స్పష్టం చేసింది. అదే సమయంలో సరైన నిష్పత్తిలో మహిళలు, యువత కు అవకాశం దక్కనుంది. ఈ తరహా కూర్పుతో చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. దీంతో, మూడు పార్టీల నుంచి రెండో జాబితాలో ఉ ండే పేర్ల పైన ఆసక్తి పెరుగుతోంది.

# మళ్లీ అలిగిన వేమిరెడ్డి- గతంలో జగన్ ను ముంచేసిన చరిత్ర..!



అమరావతి : ఏపీలో రాజకీయమంతా ఓ ఎత్తు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయం ఓ ఎత్తు. ఎందుకంటే సొంత పార్టీ ప్రభుత్వం నడుపుతున్నా దాని కంటే ఆయన సొంత ఇగోకే ఎక్కువ ఆయన ప్రాధాన్యమిస్తుంటారు.అలా అని బహిరంగ విమర్శలు చేయరు. కామ్ లా అలుగుతారు. అంతే కామ్ గా తాను చేయాల్సింది చేసేస్తారు. చివరకు వారి బాధితులు మాత్రమే దాని గురించి మాట్లాడుకునే పరిస్థితి కల్పిస్తారు. ఇదంతా ఎందుకంటే వేమిరెడ్డి మళ్లీ అలిగారు.నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా మండలి సమావేశంలో కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించిన రూరల్ ఆర్డీవో ప్రత్యూష అక్కడికి వచ్చిన వారి పేర్లన్నీ చదివి ఎంపీ వేమిరెడ్డి పేరును మాత్రం విస్మరించారు. దీంతో ఆయన తన భార్య, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని తీసుకుని వేదికపై నుంచి అలిగి వెళ్లిపోయారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కూడా అదే వేదికపై ఉన్నారు. వేమిరెడ్డి హఠాత్తుగా లేచి వెళ్లిపోతుండటంతో ఆయన కారు వరకు వెళ్ళి మంత్రి గారు సముదాయించేందుకు ప్రయత్నించారు. అయినా ఫలితం లేదు.ఎంపీ వేమిరెడ్డి కారులో కూర్చుని డోర్ వేసేసుకున్నారు. వెంటనే అక్కడికి వచ్చిన సీనియర్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయన్ను బతిమాలడం మొదలుపెట్టారు. అయినా వేమిరెడ్డి వెనక్కి తగ్గలేదు. స్టేజ్ పై ఎంపీ అయిన తనకు గౌరవం ఇవ్వరా అని ప్రశ్నించారు. మంత్రి ఆనం ఏదో చెప్పబోతే పట్టించుకోకుండా అలాగే బయలుదేరి వెళ్లిపోయారు. చివరికి వేమిరెడ్డి విషయంలో అధికారుల తీరును తప్పు పట్టిన మంత్రి ఆనం, మరోసారి ఇలా జరగకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు.ఇంతకీ అసలు వేమిరెడ్డి అలక గురించి ఎందుకింత చర్చా అంటే.. ఆయన ఫ్లాష్ బ్యాక్ అలాంటిది మరి. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ తో అత్యంత సన్నిహితంగా మెలిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక స్థానం ఉండేది. గతంలో వైసీపీ విజయాల కోసం భారీగా డబ్బు ఖర్చుపెట్టి నెల్లూరును ఆ పార్టీ కంచుకోటగా మార్చిన వారిలో వేమిరెడ్డి అగ్రస్థానంలో ఉంటారు.కానీ తన భార్య ప్రశాంతి రెడ్డికి టికెట్ అడిగితే జగన్ ఏవేవో సాకులు చెప్పి పట్టించుకోలేదు. అంతే కాదు వేమిరెడ్డిని గత ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినా ఆయన పరిధిలో ఉండే నెల్లూరు సిటీ స్థానంలో ఓ జూనియర్ నేతకు టికెట్ ఇచ్చేశారు. దీంతో అలిగిన వేమిరెడ్డి వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లి అదే నెల్లూరు ఎంపీగా గెలవడంతో పాటు తన భార్యను కోవూరులో గెలిపించుకున్నారు. దీంతో వేమిరెడ్డి అలక చరిత్ర తెలిసిన వారెవరూ ఆయనతో పెట్టుకోరని అభిమానులు చెప్తుంటారు.

# పట్టు బిగిస్తున్న పవన్ - ఢిల్లీ బిగ్ గేమ్, టీడీపీ అలర్ట్..!




అమరావతి :జమిలి ఎన్నికల వేళ ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. వచ్చే ఎన్నికల్లోనూ కూటమి పొత్తు కొనసాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. ఇదే ఇప్పుడు పవన్ కు వరంగా మారుతోంది.బీజేపీ సైతం ఏపీ పరిణామాల ను జాగ్రత్తగా గమనిస్తోంది. గతం కంటే భిన్నంగా ఏపీకి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. పొత్తులో ఉంటూనే పవన్, బీజేపీ రాష్ట్రంలో బలం పెంచుకునే వ్యూహాలు అమలు చేస్తున్నాయి. పవన్ చుట్టూ రాజకీయం తిరుగుతోంది. ఢిల్లీ కేంద్రంగా బిగ్ గేమ్ నడుస్తోంది. దీంతో, టీడీపీ అలర్ట్ అయింది.

**మారుతున్న రాజకీయం:** జమిలి ఎన్నికల దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. ఇటు ఏపీలో కూటమి ప్రభుత్వానికి ఈ మేరకు స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయి. దీంతో, పాలనా వ్యవహారాలతో పాటుగా సంక్షేమ పథకాల అమలు పై చంద్రబాబు వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇక..కూటమికి ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న జగన్ పైన గురి పెట్టారు. నాలుగు వైపులా ఉక్కిరి బిక్కిరి చేసే వ్యూహాల ను అమలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మూడు పార్టీల పొత్తు కొనసాగాలని.. మూడు పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పదే పదే సూచిస్తున్నారు. కానీ, క్షేత్ర స్థాయిలో మాత్రం టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.

**పవన్ పక్కా ప్లాన్ :** టీడీపీ ప్రధాన పార్టీగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోంది. చంద్రబాబు కు పవన్ పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. అదే సమయంలో బీజేపీ నాయకత్వంతోనూ సత్సంబంధాలు నడుపుతున్నారు. అదే సమయంలో వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ అడుగులు వేస్తున్నారు. టీడీపీ నుంచి క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కేడర్ ఇబ్బందుల పైన ఫిర్యాదులు వచ్చినా పవన్ ఆచితూచి వ్యవహరిస్తున్నారు. టీడీపీ నేతలు రాజకీయంగా చేసే విమర్శల్లో పవన్ జోక్యం చేసుకోవటం లేదు. వివాదాలకు దూరంగా ఉంటున్నారు. కానీ, క్రెడిట్ దక్కే అంశాల్లో మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తన మద్దతు లేకుండా టీడీపీ ఒంటరిగా ముందుకు వెళ్తే అవకాశం లేకుండా పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తున్నారు.

**ఎవరి లెక్కలు వారివే :** ఇటు సాధారణ జనంలోనూ పవన్ వద్దకు వెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయనే పాజిటివ్ అభిప్రాయం కలిగించటంలో జనసేనాని సక్సెస్ అయ్యారు. ఏపీలో పవన్ బలాలు - బలహీనతల పైన పూర్తి అవగాహన ఉన్న బీజేపీ ఏపీలో తమ భవిష్యత్ కోసం ఆచితూచి వ్యవహరిస్తోంది. పవన్ తో భవిష్యత్ బంధం మరింత బలంగా ఉండాలని కోరుకుంటోంది. ఏపీలో భవిష్యత్ రాజకీయం కోసం ప్రస్తుతం పూర్తి స్థాయిలో రాష్ట్ర అవసరాలకు సానుకూలంగా స్పందిస్తోంది. అయితే, చంద్రబాబు కోరుకుంటున్నట్లుగా కూటమిగా కొనసాగటానికి పవన్ కు అభ్యంతరం లేకపోయినా .. మరో విడత కూడా డిప్యూటీ సీఎంగానే ఉండాలంటే అందుకు పవన్ అంగీకరిస్తారా అనేది అసలు అంశంగా మారుతోంది. ఎన్నికల నాటికి ప్రజానాడికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని.. అప్పటి వరకు పవన్ –బీజేపీ తమ ఎదుగుదల దిశగా ఆలోచన చేస్తున్నారు. ఢిల్లీ ఆలోచన అర్థం చేసుకున్న టీడీపీ అప్రమత్తం అయింది. దీంతో, జమిలి పైన స్పష్టత వస్తే రాష్ట్ర రాజకీయం మరింత ఆసక్తి కరంగా మారటం ఖాయంగా కనిపిస్తోంది.

# విజయవాడ వేదికగా అద్భుతం ఆవిష్కరణ - తొలి సారిగా..!



అమరావతి : విజయవాడ కేంద్రంగా అద్భుతం ఆవిష్కరణ కానుంది. రాష్ట్రంలో సీప్లేన్ సేవలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇందుకు పున్నమి ఘాట్ వేదిక కానుంది. గతంలోనే సీప్లేన్ సేవలను ప్రారంభించాలని భావించారు.కానీ, ఇప్పుడు ఇందుకు ముహూర్తం ఖరారైంది. దీని ద్వారా రాష్ట్ర పర్యాటన రంగంలో కొత్త శకం ప్రారంభం కానుంది. ఏపీలో ప్రారంభిస్తున్న తొలి సీ ప్లేన్ పైన ఆసక్తి సాధారణ ప్రజల్లో ఆసక్తి కనిపిస్తోంది.

**సీ ప్లేన్ సర్వీసు :** విజయవాడ కేంద్రంగా ఈ నెల 9న పున్నమిఘాట్‌లో విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య సీ ప్లేన్ నుప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొం దించిన 14 సీట్ల సీ ప్లేన్ ను ప్రారంభించేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈ సీ ప్లేన్ పున్నమి ఘాట్ నుంచి బయల్దేరి శ్రీశైలంలోని పాతాళగంగ బోటింగ్ పాయింట్ వద్ద ఉన్న పాత జెట్టీ వద్ద దిగేందుకు తాత్కాలికంగా ఏర్పాట్లు చేసారు. ఈ ప్రయోగం విజయవంతమైతే రాబోయే రోజుల్లో రెగ్యులర్ సర్వీసు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

**వరుస ప్రణాళికలు :** ముందుగా విజయవాడ టు శ్రీశైలం, అదే విధంగా శ్రీశైలం టు విజయవాడ మధ్య సీ ప్లేన్ ప్రయోగం విజయవంతం అయితే ఈ రూటుతో పాటుగా మరిన్ని ప్రాంతాల్లో రెగ్యులర్ సర్వీసులు అందు బాటులోకి తీసుకురావాలని ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. అదే విధంగా రెండో విడతలో సాగర తీరం విశాఖలో, నాగార్జున సాగర్, గోదావరి పరీవాహక ప్రాంతాల్లోనూ ఈ సీ ప్లేన్ల ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ప్రస్తుత సర్వీసుతో విజయవాడలో అమ్మవారి ఆలయం తో పాటుగా శ్రీశైలం లోని భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి సందర్శనకు వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఈ సీ ప్లేన్ ను అందుబాటులోకి తెస్తున్నారు.

**బోటు షికారు :** ఇప్పటికే నాగార్జునసాగర్?–శ్రీశైలం బోటు షికారు ప్రారంభం అయింది. దాదాపు 120 కిలోమీటర్ల మేర ఈ ప్రయణం జరగనుంది. పర్యాటకుల నుంచి ఈ ప్రయణానికి భారీ స్పందన కనిపిస్తోంది.నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షిస్తూ ఈ ప్రయాణం సాగుతోంది.మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా టూరిజం శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రెండు కొత్త తరహా ప్రయాణాలు సామాన్యులను ఆకట్టుకుంటున్నాయి.

# ప్రయాణికులకు షాక్.. 15 నిమిషాల పాటు నిలిచిపోయిన మెట్రో రైలు..!



హైదరాబాద్ : మెట్రో ప్రయాణికులతో కళకళలాడుతోంది. మెట్రో రైళ్లలో ప్రయాణికులు భారీగా ప్రయాణిస్తున్నారు. సోమవారం పరేడ్ గ్రౌండ్ నుంచి అమీర్ పేటకు చాలా మంది ఇబ్బంది పడుతూ వచ్చారు.రైలు ఎక్కడానికి లోపల చోటు కూడా లేదు. అయినప్పటికీ చాలా మంది రైలు ఎక్కడానికి ప్రయత్నించారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మెట్రో రైళ్లు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వారు చెప్పారు. దీనికి తోడు మెట్రో రైళ్లలో తరుచూ సాంకేతిక సమస్యలు వస్తున్నాయి.తాజాగా మెట్రో రైలులో సాంకేతిక సమస్య రావడంతో రైల్వే స్టేషన్ లో రైలు 15 నిమిషాలు ఆగాల్సి వచ్చింది. దీంతో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.నాగోల్ నుంచి రాయదుర్గం వెళ్తుండగా హైదరాబాద్ మెట్రో రైలు బేగంపేట స్టేషన్‌లో దాదాపు 15 నిమిషాల పాటు నిలిచిపోయింది. రైలు తలుపులు మూసుకోకపోవడంతో రైలు కదలలేదని సమాచారం. అయితే విద్యుత్ ఫీడర్ ఛానల్‌లో సాంకేతిక సమస్య వచ్చిందని మెట్రో అధికారులు చెబుతున్నారు.సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. రైళ్ల ఆలస్యంతో స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగింది. రైలు 15 నిమిషాల పాటు స్టేషన్ లోనే నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. భారీ వర్షాల సమయంలో కూడా మెట్రోలో సాంకేతిక సమస్యలు వస్తున్నట్లు తెలుస్తోంది. గత జూన్ 5 తేదీన కూడా మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్య వచ్చింది. రైళ్లు ఆగిపోవడంతో మెట్రో సిబ్బంది హుటాహుటినా ఆ మార్గంలో ఫ్రీక్వెన్సీ పెంచారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు మెట్రో తీసుకొచ్చారు.ఈ మెట్రోను ఇప్పుడు మరింత విస్తరిస్తున్నారు. మెట్రో రెండో దశకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చింది. 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం టేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీవో 196ని విడుదల చేసింది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,313 కోట్లు ఇవ్వనున్నారు. రెండో దశలో 5 మార్గాల్లో మెట్రో నిర్మాణం చేయనున్నారు. నాగోలు నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలో మీటర్లు, రాయదుర్గ– కోకాపేట వరకు 11.6 కిలో మీటర్లు, ఎంజీబీఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లు, మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలో మీటర్లు, ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలో మీటర్లు మెట్రో నిర్మించనున్నారు.

# ఎన్టీపీసీ గ్రీన్ ఐపీఓ ఎప్పుడు ప్రారంభమవుతుంది..?



న్యూఢిల్లీ : ఎన్టీపీసీ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ. 10,000 కోట్ల ఐపీఓ త్వరలో ప్రైమరీ మార్కెట్లోకి రానుంది.ఇందుకు కంపెనీకి మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నుంచి అవసరమైన అనుమతి లభించింది. ఈ ఐపీఓలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ ఉండదు. అంటే కంపెనీ ఐపీఓలో తాజా ఈక్విటీ షేర్ల ఇష్యూను తీసుకురానుందని, ఐపీఓలోని మొత్తం డబ్బు కంపెనీ ముందుకు తీసుకెళ్లేదుకు ఖర్చు చేస్తుందని తెలిపింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ 2024, సెప్టెంబర్ 18న సెబీకి తన ఐపీఓ పత్రాలను సమర్పించింది. దీని ఐపీవోలో అర్హులైన ఉద్యోగులకు కోటా కూడా ఉందని స్పష్టం చేసింది. వారికి డిస్కౌంట్ పై షేర్లు కూడా లభిస్తాయి. ఈ ఐపీఓలో వాటాదారుల కోటా కూడా ఉంటుంది. అంటే ఆర్‌హెచ్‌పీ తేదీ వరకు మాతృ సంస్థ ఎన్టీపీసీ షేర్లను కలిగి ఉన్నవారు ఐపీఓలో వాటాదారుల కోటా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్టీపీసీలో వాటా కొనుగోలు చేసి షేర్ హోల్డర్ కోటా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతో ఐపీవో కేటాయించే అవకాశం పెరుగుతుంది.

**ఐపీఓ ఎప్పుడు ఓపెన్ అవుతుంది..?**

ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఐపీఓకు సంబంధించి ఇప్పటి వరకు అధికారిక తేదీని ప్రకటించలేదు. అయితే, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐపీఓ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఐపీఓ ధరను ఇంకా ప్రకటించలేదు. ప్రైస్ బ్యాండ్ సమాచారాన్ని ఐపీఓ సబ్ స్క్రిప్షన్ తేదీతో పాటు లేదంటే ఆ తర్వాత కొద్దిసేపటికే ఇవ్వవచ్చు.

**నిపుణుల అభిప్రాయం ఏంటి..?**

ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓపై మార్కెట్ విశ్లేషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఎన్టీపీసీ షేర్లకు 'బై' రేటింగ్ కేటాయించింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్) గురించి ఐసీఐసీఐ సెక్యూరిటీస్ మాట్లాడుతూ.. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ వాల్యుయేషన్ మెట్రిక్ బాగుందని తెలిసింది.అదే సమయంలో ఎన్టీపీసీలో దీని టార్గెట్ ధర రూ. 495. థర్మల్ పవర్ దిగ్గజం ఎన్టీపీసీ తన వ్యాపారాన్ని విస్తరించడానికి, ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇతర ఇంధన వనరుల కోసం చూస్తున్న తరుణంలో ఈ ఐపీఓ వచ్చిందని వెల్త్ మిల్స్ సెక్యూరిటీస్ ఈక్విటీ స్ట్రాటజీ డైరెక్టర్ క్రాంతి బాతిని తెలిపారు. సమీపకాలంలో గ్రీన్ ఎనర్జీపై ఎక్కువ దృష్టి ఉ ంటుంది. కాబట్టి పెట్టుబడిదారులు స్పష్టంగా డబ్బును ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఇష్టపడతారు.'

**ఐపీఓ డబ్బు వినియోగం..**

ఐపీవో ద్వారా వచ్చిన రూ. 7,500 కోట్లను ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్ఆర్ఈఎల్)లో పెట్టుబడులు పెట్టేందుకు వినియోగించనున్నారు దీంతో అప్పు తగ్గుతుంది. సాధారణ కార్పొరేట్ కార్యకలాపాలకు కూడా డబ్బు వినియోగిస్తారు. జూన్ 30, 2024 నాటికి, ఎన్టీపీసీ గ్రీన్ 'పోర్ట్ పోలియో' 14,696 మెగావాట్లను కలిగి ఉంది. ఇందులో 2,925 మెగావాట్ల ఆపరేషనల్ ప్రాజెక్టులు, 11,771 మెగావాట్ల ప్రాజెక్టులను కాంట్రాక్ట్ చేసి అప్పగించారు.దీనికి అదనంగా 10,975 మెగావాట్ల పైప్‌లైన్ సామర్థ్యం, 25,671 మెగావాట్ల పోర్ట్ పోలియో ఉంది. ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్.. ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ ఇష్యూకు లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తుండగా, కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఈ ఆఫర్ కు రిజిస్ట్రార్ గా వ్యవహరిస్తుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# మాజీ మంత్రి కొట్టు పై ఫైర్ అయినా జనసేన నాయకులు




తాడేపల్లిగూడెం,రాయల్ జర్నలిజం: మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణపై జనసేన నాయకులు ఫైర్ అయ్యారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జనసేన నాయకుడు మారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అవినీతిని నిరూపిస్తే తన ఆస్తులు వదిలి వెళ్ళిపోతానని సవాల్ విసిరారు. గూడెం ప్రజలందరికీ మీ అవినీతి గురించి పూర్తిగా తెలుసని అన్నారు. గతంలో మున్సిపల్ చైర్మన్ ఉ ఒడగా శ్రీనివాస్ అవినీతి కి పాల్పడినట్టు నేను మీకు తెలియజేశానని అదే విషయాన్ని మీరు పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అయితే ఆ విషయాన్ని మీరు నిరూపించగలరా ? మీ అవినీతి గురించి కేటాక్ను గురించి టిడిఆర్ బాండ్ల అవినీతి గురించి ప్రజలందరికీ పూర్తిగా తెలుసని అన్నారు. నా పేరును వాడి బొలిశెట్టి శ్రీనివాస్ మీద అవినీతి ఆరోపణలు చేసి మా మధ్యలో అభిప్రాయ బేధాలు లేపాలని చూస్తున్నారా అని అన్నారు. మీరు సిద్ధమైతే మా ఆరాధ్య దైవం వాసవి మాత ఆలయం వద్ద నేను ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను మీరు నమ్ముకున్న ఆంజనేయస్వామి గుడి వద్ద అయినా మీరు ప్రమాణం చేయగలరా అని మారం సవాల్ విసిరారు. మీ అవినీతిని తట్టుకోలేక ప్రజలు మిమ్మల్ని సాగనంపారనీ ఎద్దేవా చేశారు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక గూడెంలో ప్రజలందరూ ప్రశాంత ంగా బతుకుతున్నారని, శ్రీనివాస్ ఎమ్మెల్యే అయిన తర్వాత ఇప్పటివరకు ఎక్కడా ఈ నాలుగైదు నెలల కాలంలో అవినీతి అనే పేరు లేకుండా ప్రజాహిత పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో మీరు నన్ను వాడు కొని ఎన్నో సెటిల్మెంట్లు చేశారు ఆ విషయం మీరు మర్చిపోయారా అని తెలిపారు. ముదునూరుపాడు టిడిఆర్ బాండ్స్ 13 కోట్లు విషయంలో ప్రసాదరాజు అనే వ్యక్తి సూసైడ్ చేసుకోబోయేడని మారం గుర్తు చేశారు.

# ఆరుగొలను గ్రామాన్ని దోచుకుంది 'కొట్టు'

- గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించా...!
- కాదని చెబితే రాజీనామా చేస్తా
- గ్రామంపై రూ.10 కోట్లు లబ్ధి పొందిన 'కొట్టు'- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం, రాయల్ జర్నలిజం: ఆరుగొలను గ్రామాన్ని దోచుకుంది మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ అని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో రూ. 37.50 లక్షలతో 900 మీటర్ల మేర నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని లారీ, మిషన్, క్వారీ ఓనర్లను బ్లాక్ మెయిల్ చేసి ఏడెనిమిది కోట్లు రూపాయల విలువైన గ్రావెల్ తవ్వుకుని రామాంజనేయులు పేరిట బిల్లులు చేసుకున్న వ్యక్తి కొట్టు సత్యనారాయణ అని ఆరోపించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని లారీ, మిషన్, క్వారీ ఓనర్లకు తాను సూచించానని, ఆల్ పార్టీస్ మీటింగ్ పెట్టి తాను చెప్పలేదని నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. అభివృద్ధిపై తాము పని చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు పారిపోతే వారిని తీసుకొచ్చి పని చేస్తున్నామన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని కొట్టు సత్యనారాయణకు హితవు పలికారు. గ్రామ అభివృద్ధికి రూ. 11 కోట్లు తీసుకొచ్చినట్లు చెబుతున్నావని, గ్రామంలో గుంతలు ఎందుకు పూడ్చలేదని ప్రశ్నించారు. నీలాగ స్థాయి దిగి మాట్లాడటం తనకు అలవాటు లేదని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణను ఉద్దేశించి పేర్కొన్నారు. ప్రజల అభీష్టం మేరకు పార్టీలకతీతంగా తాము పని చేస్తామన్నారు.

# నేటి నుండి గ్రామ పంచాయతీలు,మండల పరిషత్ ల అభివృద్ధి ప్రణాళికల కొరకు శిక్షణ మాష్టర్ ట్రైనర్స్ శిక్షణా తరగతులు

ఏలూరు,,రాయల్ జర్నలిజం:ఈనెల 5 వ తేదీ నుండి గ్రామపంచాయతీలు, మండల పరిషత్ ల అభివృద్ధి ప్రణాళికల కొరకు శిక్షణ మాష్టర్ ట్రైనర్స్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో కె.యస్.యస్.సుబ్బారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాలు ప్రకారం రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణా భివృద్ధి మరియు పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ వారి అధ్వర్యంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం, ఏలూరు నందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 48 మండలాలకు సంబంధించిన "ప్రజా ప్రణాళికా ప్రచారం (2024-25) ద్వారా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (2025-26) తయారీ ప్రక్రియకు సంబంధించిన జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనీ శిక్షణలు ఈ నెల తేదీ: 05-11-2024 నుండి 06-11-2024 వరకు 24 మండలాలకు అదేవిధంగా తేదీ: 07-11-2024 నుండి 08-11-2024 వరకు మిగతా 24 మండలాలకు రెండు బ్యాచులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ మండలము నుండి యం పీ డి వో ఈఓ పియర్ అర్డి ,ఇద్దరు అనుభవము కలిగిన పంచాయతీ కార్యదర్శులు ఒక డిజటల్ అసిస్టెంట్ లేదా ఒక కంప్యూటర్ ఆపరేటర్ మరియు లైన్ డిపార్ట్మెంట్స్ కు సంబంధించిన జిల్లా అధికారులు హాజరు కావలసియున్నదని సీఈవో తెలిపారు. ఈ శిక్షణలు ద్వారా క్షేత్రస్థాయి వరకు సరైన అవగాహన లభిస్తేనే, రాబోయే సంవత్సరపు ప్రణాళిక సక్రమంగా తయారుచేయటం మరియు అమలుచేయటం జరుగుతుందన్నారు.. లేకుంటే కేంద్ర ఆర్థిక సంఘం నుండి రావలసిన నిధుల విషయంలో మనం వెనకబడే ప్రమాదం వుందన్నారు.అందుకొరకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్లాన్ తయారీ, అమలు మరియు ఆడిట్ ల ప్రాధాన్యతపరంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. వీటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షిం చేందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ కు చెందిన అధికారులు అబ్జర్వర్స్ గా ఈ శిక్షణలకు హాజరయ్యి పర్యవేక్షిస్తారన్నారు. ఈ అంశాలన్నీ తెలియజేస్తూ, "ఈ శిక్షణలు ముఖ్యంగా గ్రామ, మండల, జిల్లా పరిషత్ స్థాయిలోని పంచాయితీలు 2025-26 సంవత్సరానికి తయారుచేయవలసిన ప్రణాళికలను సమర్ధవంతగా తయారుచేసి, తద్వారా పంచాయితీల అభివృద్ధికి కావలసిన నిధుల విడుదలలో సమస్యలు రాకుండా చూసుకునే విధంగా అవగాహన సాధించుటకు తోడ్పడే విధంగా నిర్వహించబడతాయని జడ్పీ సీఈవో సుబ్బారావు తెలిపారు.

# హేలాపురి బాలోత్సవ సావనీరు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ఏలూరు,రాయల్ జర్నలిజం: హేలాపురి బాలోత్సవం పిల్లల సంబరాల సావనీర్ ను జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో హేలాపురి బాలోత్సవ కమిటీ ముద్రించిన నాలుగోవ పిల్లల సంబరాల జ్ఞాపకాల సంచికను జిల్లా కలెక్టర్ కె . వెట్రి సెల్వి ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రి రెడ్డి, డిఆర్ఓ వి .విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు డిప్యూటీ కలెక్టర్లు ముక్కంటి, భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ పిల్లల సంబరాలు పేరుతో విద్యా సంబంధ కళా సంబంధ అంశాల్లో విద్యార్థుల సృజనాత్మకతను పెంచే వేదికను అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ 4 వ పిల్లల సంబరాలు పూర్తయ్యాయని ఐదవ పిల్లల సంబరం జనవరి నెలలో నిర్వహించబోతున్నామని ప్రకటించారు. ఏలూరు పరిసర ప్రాంతాల పిల్లల ప్రేమికులు సంయుక్తంగా బాలల ఉత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 40 కేంద్రాలు ఇలాంటి సంబరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఐదవ పిల్లలు సంబరాలు వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ స్కూలులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు, సంస్థలకు చెందిన హేలాపురి బాలోత్సవం నిర్వాహకులు ఎంఎస్ కుమార్, విజిఎంవిఆర్ కృష్ణారావు, దేవరకొండ వెంకటేశ్వర్లు, ఎస్ కస్తూరిరావు, వి సురేష్, మేతర అజయ్ బాబు , పి ఆంజనేయులు, డి శివప్రసాద్, వి శేషగిరిరావు, కే సిద్ధార్థ, ఎం సురేష్ బాబు, కే సోమల నాయక్, జి సురేష్, ఎస్ రవి, రేటు, కే జనని, బి సోమయ్య ,కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్టిన్ లూథర్‌కు ఘన సన్మానం

రాజమహేంద్రవరం,, రాయల్ జర్నలిజం:మున్సిపల్ కాలనీ లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మార్టిన్ లూథర్ ను ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ కు ఎస్సీ ఎస్టీ రాష్ట్ర పరిసీలకులుగా మరియు గోపాలపురం ఇన్చార్జ గా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ పట్నాల శ్రీనివాస్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాడయర్, సత్యానంద్ హరిబాబు, సత్యనారాయణ, షరీఫ్ ,రమేష్ శ్రీధర్ సువర్ణ శారదా, జ్యోతి, నల్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అందే అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలి



భీమవరం,రాయల్ జర్నలిజం ప్రజల నుండి అందే అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టరేట్ లో మొత్తం 209 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. అన్నింటికి చివరి తేదీ వరకు ఆగకుండా ముందుగానే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. అర్జీదారునికి అర్థమయ్యే రీతిలో సమాధానాన్ని రిజిస్టర్ పోస్ట్ ద్వారా గాని, వాట్సాప్ ద్వారా గాని పంపాల్సి ఉ ందన్నారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మంచినీటి చెరువు నుండి ఫిల్టర్ బెడ్ ల ద్వారా శుద్ధి చేసి విడుదల చేయవలసిన త్రాగు నీరును, నేరుగా కుళాయిల ద్వారా వదులుచున్నారని, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల గ్రామం నుండి కె.శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. రైతులకు ఉపయోగకరముగా ఉన్న మురుగు కాలువ గట్టును ఆక్రమించుకొని కొంతమంది గుడిసెలు వేయడం వలన రైతులు పండించిన ధాన్యము తెచ్చుకొనుటకు ఇబ్బందులకు గురవుచున్నాము. ఆక్రమణలను తొలగించి రైతులకు మేలు చేయాలని పెంటపాడు మండలం పరిమళ గ్రామం నుండి కెవిఎన్ ఆచార్యులు, కె.వి రాఘవాచార్యులు, తదితరులు, ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న గృహ సముదాయం స్థలమును చదునుచేసిన బిల్లులను మంజూరు చేయాలని నరసాపురం మండలం సీతారాంపురం గ్రామం నుండి చెరుకూరి సత్య వరప్రసాద్ రాజు ఫిర్యాదు చేశారు. తాము నిరుపేద ఎస్సీ వర్గానికి చెందినవారము. మాకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవు ప్రభుత్వం స్థలం ఇచ్చి గృహము నిర్మించి ఇవ్వాలని తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన తుపాకుల మౌనిక ఫిర్యాదులో కోరారు. కొంతమంది స్వార్థపరులు వలన గ్రామంలో ఉన్న ఒకే ఒక్క మంచి నీటి చెరువు కలుషితమై ప్రజలకు ఉపయోగ%శీ% లేకుండా పోయినది, చర్యలు తీసుకుని మంచినీటి చెరువు గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామం నుండి జి.ఆంజనేయులు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి దోసిరెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా. కె .సి హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్డులో ట్రాన్స్ ఫార్మర్ల మార్పునకు చర్యలు

- నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ట్రాఫిక్ సమస్యపై మెయిన్ రోడ్డులో వ్యాపారులతో పర్యటన




రాజమహేంద్రవరం,,రాయల్ జర్నలిజం : మెయిన్ రోడ్డులోని నల్ల మందు సందుకు ప్రారంభంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను మార్పు చేసేందుకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చర్యలు చేపట్టారు. ఈ మేరకు సదరు ప్రాంతాన్ని సోమవారం ఆయన వ్యాపారులు, విద్యుత్ శాఖ అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ ట్రాన్స్ ఫార్మర్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఉంచేలా చూడాలని అధికారులకు సూచించారు. వెంటనే ఆ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మెయిన్ రోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మెయిన్ రోడ్డులో నల్ల మందు సందు వద్ద ఎన్నో ఏళ్లుగా ఆ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయని, గతంలో ఎవరు ఆ సమస్యపై స్పందించలేదన్నారు. ప్రజల కోసం తాము ఆలోచనలు చేసి ఎవరికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆ ట్రాన్స్ ఫార్మర్లను మార్పు చేస్తున్నామన్నారు. అలాగే నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని వాటిని నియంత్రించే దిశగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. నగరంలోని ప్రధాన వ్యాపార కూడళ్ళలో రహదారులపై వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ నిలిచిపోయి ట్రాఫిక్‌నకు తీవ్ర ఆటంకం కలుగుతోందన్నారు. ట్రాఫిక్ నివారణ చర్యలో భాగంగా వ్యాపారం చేసే ప్రతి షాపు యజమానులు తమ షాపు ఎదుట ఎటువంటి వాహనాలు నిలవకుండా ఒక సెక్యూరిటీ గార్డ్ ను నియమించుకొని షాపులోనికి వచ్చే వారి వాహనాలు ఒక క్రమ పద్ధతిలో పార్క్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వ్యాపార ప్రధాన కూడలిలో ద్విచక్ర వాహనాలు ఆటోలు ఎక్కడపడితే అక్కడ రోడ్డు మధ్యలో ఆపకుండా ట్రాఫిక్ పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించారు. నగరంలో రద్దీగా ఉ న్న షాపులు, ఇతర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహి ంచి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించే విధంగా ట్రాఫిక్ పోలీసులు తగు చర్యలు చేపట్టాలని, ఇందుకు వ్యాపారస్తులు వారికి పూర్తిస్థాయిలో సహకారాన్ని అందించాలని శాసనసభ్యులు సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ఛాంబర్ సభ్యులు, వ్యాపారులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# కార్తీక మాస వన భోజన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కాకినాడ రూరల్,రాయల్ జర్నలిజం :కాకినాడ ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్డులో ఉన్న శుభం కాపు కల్యాణ మండపంలో ఆదివారం ఆంధ్రా కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు,కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ అధ్యక్షతన ఆంధ్రా కాపు సద్భావన సంఘం,కాపునాడు నిర్వహించిన కాపు కార్తీక మాస వన భోజన మహోత్సవం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కాపు రత్న స్టేట్ బెస్టు సిటిజన్ అవార్డు గ్రహీత సంఘ గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్ రావు ఆవిష్కరించి కరపత్రాలను కమిటీ సభ్యులు అందరికి అందజేశారు.

# దరఖాస్తు రీఓపెన్ చేయకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలి



ఏలూరు,రాయల్ జర్నలిజం : సీఎం కార్యాలయం నుండి అందిన ప్రజా ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ప్రజాఫిర్యాదులు, జిల్లాలో వివిధ కార్యాలయాలలో పీజిఆర్ ఎస్ ద్వారా అందిన ప్రజా సమస్యల దరఖాస్తుల పరిష్కార విధానంపై జిల్లా, మండల స్థాయి అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సోమవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లా, మండల స్థాయిలో ప్రతీ శాఖకు సంబందించి దరఖాస్తు వారీగా పరిష్కార విధానంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పీజిఆర్ ఎస్ ద్వారా అందిన ప్రజా సమస్యలలో ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల కార్యాలయం నుండి అందిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు అత్యంత శ్రద్ధ చూపాలన్నారు. నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించడంతోపాటు, పరిష్కార విధానంలో నిబంధనల ననుసరించి పేదలకు లబ్ది కలిగేలా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ముఖ్యమంత్రివర్యుల కార్యాలయం నుండి ఏలూరు జిల్లాకు సంబంధించి 328 దరఖాస్తులు అందగా, 253 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. 65 దరఖాస్తులు వివిధ పరిష్కార దశలో ఉన్నాయని, అదేవిధంగా జిల్లా, మండల స్థాయిలలో పీజిఆర్ఎస్ ద్వారా 5057 దరఖాస్తులు అందగా, వీటిలో 3851 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, 1028 దరఖాస్తులు వివిధ పరిష్కార దశలో ఉన్నాయన్నారు. వీటిని నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిబంధనల మేరకు లేని దరఖాస్తులను తిరస్కరించే సమయంలో అందుకు గల కారణాలను ధరఖాస్తుదారునికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. పీజీఆర్ ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఎట్టిపరిస్థితులలోనూ నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని, ఫిర్యాదీదారు మరల దరఖాస్తును రీఓపెన్ చేయకుండా దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం అనంతరం పరిష్కార విధానంపై దరఖాస్తుదారుని స్పందన తెలుసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిఆర్ఓ విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, డిఎల్డిఓ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

# విజయ్‌పై విమర్శలు వద్దు




సైదాపేట: తమిళగ వెట్రి కళగం స్థాపించిన నటుడు విజయ్‌పై విమర్శలు చేయవద్దని పార్టీ శ్రేణులకు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆదేశాలు చేసినట్లు సమాచారం. ఇటీవల విక్రవాండిలో టీవీకే మహానాడు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా విజయ్ డీఎంకే, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే అన్నాడీఎంకే గురించి మాట్లాడకపోవటం గమనార్హం. ఈ నేపథ్యంలో విజయ్‌ని ఎవరూ విమర్శించకూడదని పార్టీ శ్రేణులకు మాజీ ముఖ్యమంత్రి పళనిసామి సూచించినట్లు తెలుస్తోంది.

**తగ్గిన ఓట్ల శాతం:** తమిళనాడులో 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి 159 నియోజకవర్గాల్లో విజయం సాధించింది. స్పష్టమైన మెజారిటీతో అధికారం చేపట్టింది. డీఎంకే కూటమికి 45.38 శాతం ఓట్లు లభించాయి. అదే సమయంలో అధికారం కోల్పోయిన అన్నాడీఎంకే కూటమి 75 స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీ ఓట్ల శాతం 39.72కి పడిపోయింది. దీంతో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన కూటమి ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. అయితే కొద్దోగొప్పో ఓటు బ్యాంకు ఉండే పార్టీలన్నీ డీఎంకే కూటమిలో ఉన్నాయి. అన్నాడీఎంకే అనుకుంటున్నట్లు బలమైన కూటమి ఏర్పాటు చేయాలంటే డీఎంకే కూటమి విచ్ఛిన్నం కావాలి. అది సాధ్యమవుతుందా? అన్నది ప్రశ్నార్థకం.

**బలమైన కూటమికి కసరత్తు :** ఈ నేపథ్యంలో కొత్తగా రాజకీయరంగ ప్రవేశం చేసిన నటుడు విజయ్ టీవీకే పార్టీని స్థాపించి 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇటీవల విళుప్పురం జిల్లా విక్రవాండిలో జరిగిన మహానాడుకు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. విజయ్ పార్టీకి వచ్చిన స్పందనను చూసి మిగతా పార్టీలు కొంత ఆశ్చర్యానికి, ఆందోళనకు గురయ్యాయనే చెప్పాలి. ఆ సదస్సులో మాట్లాడిన విజయ్.. 2026 ఎన్నికల్లో టీవీకే విజయం సాధించడం తథ్యమని, అయినా తమతో పొత్తుకు వచ్చే పార్టీలకు అధికారంలో భాగస్వామ్యం వాటా ఉంటుందని బహిరంగంగా ప్రకటించారు. విజయ్ ఈ ప్రకటన డీఎంకే, అన్నాడీఎంకే కూటముల్లోని పార్టీలను టీవీకే వైపు తిరిగి చూసేలా చేసింది. అదే సమయంలో ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే విజయ్ పార్టీతో కలిసి కూటమి ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన కూటమితో బరిలోకి దిగే డీఎంకేను నిలువరించాలంటే ఇలాంటి పార్టీతో కూటమి ఏర్పాటు చేయడం అవసరమని అన్నాడీఎంకే అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 6వ తేదీ అన్నాడీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం చెన్నైలో ఎడప్పాడి పళనిసామి నేతృత్వంలో జరగనుంది. ఈ సమావేశంలో 2026 అసెంబ్లీ ఎన్నికలు ఎదుర్కొనేందుకు బలమైన కూటమి ఏర్పాటు గురించి చర్చలు జరగనున్నట్లు సమాచారం.

**నోటిమాటగా ఆదేశాలు :** ఎడప్పాడి పళనిసామి పార్టీ నిర్వాహకులు, ప్రచారకర్తలకు ఓ నోటిమాటగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అందులో భాజపా, వీసీకే, టీవీకే, నామ్ తమిళర్ కట్చి మొదలగు పార్టీలను విమర్శించకూడదని చెప్పినట్లు తెలిసింది. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరనే నానుడికి తగినట్లు ఎన్నికల సమయంలో ఏమైనా జరగొచ్చనే అభిప్రాయంతోనే ఈపీఎస్ ముందస్తుగానే పార్టీ శ్రేణులకు ఈ ఆదేశాలు చేసినట్లు తెలుస్తోంది. టీవీకేతో పొత్తు పెట్టుకునే ఉద్దేశంతోనే పళనిసామి ఉన్నట్లు రాజకీయ విశ్లేషకుల అంచనా.

# నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం, టూర్ విశేషాలు, టికెట్ ధరలు ఇవే!



అమరావతి : నాగార్జునసాగర్ లో సరిపడ నీళ్లు లేని కారణంగా సుమారు ఐదు సంవత్సరాలుగా లాంచీ ప్రయాణం నిలిపివేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మళ్లీ ప్రారంభించింది. ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు ఎంతగానో ఇష్టపడే నాగార్జున సాగర్- శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని కార్తికమాసం తొలి రోజైన శనివారం నాడు టూరిజం అధికారులు ప్రారంభించారు. గత కొద్ది కాలంగా ఎగువ రాష్ట్రాల్లో పుష్కలంగా వర్షాలు కురవడంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తున్నది. లాంచీ ప్రయాణానికి సరిపడ నీటి మట్టం ఉన్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పర్యాటక సంస్థ లాంచీ ప్రయాణాన్ని ప్రారంభించింది. సుమారు 120 కి.మీ దూరం ఉండే ఈ ప్రయాణానికి తొలి రోజు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలి వచ్చారు.

**లాంచీ ప్రయాణం ఎలా కొనసాగుతుందంటే?**

నాగార్జున సాగర్ నుంచి మొదలయ్యే ఈ లాంచీ ప్రయాణం నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను తిలకించేలా ముందుకుసాగుతుంది. మరోవైపు నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా తెలంగాణ పర్యాటక సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు తాజాగా ప్రారంభించారు. అక్కడి నుంచి శ్రీశైలం వరకు 120 కిలో మీటర్ల మేర 7 గంటల పాటు ఈ ప్రయాణం కొనసాగుతోంది.

**టికెట్ రేట్లు ఎంత అంటే?**

ఇక ఈ లాంచీ ప్రయాణానికి సంబంధించి తెలంగాణ పర్యాటక సంస్థ టూర్ టికెట్ ను ఫిక్స్ చేసింది. సుమారు 120 కిలో మీటర్ల మేర కొనసాగే ఈ లాంచీ ప్రయాణానికి కి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600గా టికెట్ ధరలు పెట్టారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు ఈ లాంచీ ప్రయాణం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడపనున్నట్లు వెల్లడించారు.

**హైదరాబాద్ నుంచి స్పెషల్ ప్యాకేజీ**

అటు ఈ లాంచీ ప్రయాణం చేయాలనుకునే పర్యాటకుల కోసం హైదరాబాద్ నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది పర్యాటక సంస్థ. హైదరాబాద్ నుంచి సోమశిల, శ్రీశైలం వరకు టూర్ సర్వీసులను కూడా టూరిజం కార్పొరేషన్ ప్రారంభించింది. ఈ టూర్ హైదరాబాద్ నుంచి ప్రతి శనివారం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రయాణం శనివారం నాడు సికింద్రాబాద్, బేగంపేట్, బషీర్‌బాగ్ నుంచి మధ్యాహ్నం 1:30, 2:00 గంటల మధ్య ప్రారంభం అవుతుంది. నాన్ ఏసీ హైటెక్ కోచ్ ద్వారా టూరిస్టులు ఎసి హైటెక్ కోచ్ ద్వారా రాత్రి 7.30 గంటలకు శ్రీశైలానికి చేరుకుంటారు. రాత్రిపూట నాన్-ఎసి లేదంటే డార్మిటరీ వసతి గృహాలలో బస చేస్తారు. మరుసటి రోజు శ్రీశైలం దేవాలయం, సాక్షి గణపతి దేవాలయం, శ్రీశైలం డ్యామ్ దగ్గరికి తీసుకెళ్తారు. బ్రేక్ ఫాస్ట్ తర్వాత, హైదరాబాద్ పర్యాటకులు నాగార్జునసాగర్‌కి లాంచీలో బయల్దేరుతారు. బోటులోనే భోజనాలు చేస్తారు. సాగర్ కు చేరుకున్న తర్వాత, అక్కడి నుంచి బస్సులో హైదరాబాద్ కు బయల్దేరుతారు.

**హైదరాబాద్ నుంచి రోడ్ కమ్ క్రూయిజ్ టూర్ ధరలు**

హైదరాబాద్ నుంచి రోడ్ కమ్ క్రూయిజ్ టూర్ కోసం పెద్దలకు రూ. 3,050గా, పిల్లలకు రూ. 2,450గా నిర్ణయిం చారు. రవాణా, లంచ్, టీ, వసతి సౌకర్యాలు అన్నీ ఇందులోనే కవర్ అవుతాయి. టూరిస్టుల రాత్రి భోజనం, బ్రేక్ ఫాస్ట్, ఆల య దర్శనం టికెట్ ఖర్చులు టూరిస్టులు పెట్టుకోవాల్సి ఉంటు ంది.

# షుగర్ పేషెంట్‌కు దివ్యాంగుల పెన్షన్...హైకోర్టు తీర్పు



న్యూఢిల్లీ : సైన్యంలో ఉండగా ఓ సైనికుడు డయాబెటిక్ బాధితుడిగా మారితే అతనికి దివ్యాంగుల పెన్షన్ను తిరస్కరించలేరని పంజాబ్ హర్యానా హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ మాజీ సైనికుడి విషయంలో ఆర్మ్డ్ ఫోర్సెస్ ట్రైబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్ను కోర్టు అంగీకరించలేదు. షుగర్ బాధితుడిగా మారిన మాజీ సైనికుడికి దివ్యాంగుల పెన్షన్ వర్తింపజేయాల్సిందేనని తేల్చిచెప్పింది. కేసు వివరాల్లోకి వెళ్తే.. ఓ మాజీ సైనికుడు 2003 జనవరిలో ఆర్మీలో చేరారు. అయితే, తీవ్రమైన మానసిక ఒత్తిడితో టైప్-2 డయాబెటిస్ బాధితుడిగా మారిన ఆయన అభ్యర్థన మేరకు 2019 అక్టోబరు 31న సర్వీసు నుంచి ఆయనను తప్పించారు. సైన్యం నుంచి బయటకొచ్చిన సమయంలో అతనికి డయాబెటిస్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి పరిస్థితుల్లో దానిని ఆయనకు వైకల్యంగా పరిగణించి దివ్యాంగుల పెన్షన్ను వర్తింపజేస్తారు. తనకు ఈ తరహా పెన్షన్ వర్తింజేయాలని సదరు మాజీ సైనికుడు అభ్యర్థించగా.. నవంబర్ 4, 2019న దీనిని ఆర్మీ అధికారులు తిరస్కరించారు. ఆయనకు అది వారసత్వంగా సంక్రమించిందని వాదించారు. దీనిని ఆయన ఆర్మ్డ్ ఫోర్సెస్ ట్రైబ్యునల్లో సవాల్ చేయగా.. అనుకూలంగా తీర్పు వచ్చింది.

**కేంద్రం సవాల్...**

దీంతో పంజాబ్ హరియాణా హైకోర్టులో కేంద్రం సవాల్ చేసింది. ఆయన ఎటువంటి ఒత్తిడి లేని ప్రదేశంలో విధులు నిర్వర్తించారని, జీవనశైలితో పాటు వంశపారంపర్యంగా డయాబెటిక్ వచ్చిందని వాదించింది. అయితే, ఎన్లిస్ట్మెంట్ సమయంలో జన్యుపరంగా సంక్రమిస్తుందా? అలా వచ్చే అవకాశం ఉందా? అనే దాని గురించి ఒక నివేదికను సమర్పించాలని తెలిపింది. అయితే ఈ కేసులో అది చేయలేదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేశ్వర్ ఠాకూర్, జస్టిస్ సుదీప్తి శర్మల ధర్మాసనం వివరించింది. టైప్ II డయాబెటిస్కు అనారోగ్యానికి కారణమైన ఆహారపు అలవాట్లు,

# ఎగుమతుల్లో దూసుకుపోతున్న భారత్!

అమరావతి : పెట్రోలియం, జెమ్‌స్టోన్ (రత్నాలు), చక్కెర, ఆగ్రోకెమికల్ ఉత్పత్తుల ఎగుమతుల్లో భారత్ పాత్ర అంతర్జాతీయంగా బలోపేతం అవుతోంది. గడిచిన ఐదేళ్లుగా అంతర్జాతీయ వాణిజ్యంలో ఈ రంగాల నుంచి భారత్ ఎగుమతుల వాటా పెరుగుతున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయి. 2018 నుంచి 2023 మధ్య కాలంలో వీటితోపాటు ఎలక్ట్రికల్ గూడ్స్, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్‌లు, వాల్వ్‌లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు సైతం పెరుగుతున్నాయి. 2023లో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 85 బిలియన్ డాలర్ల(రూ.7.09 లక్షల కోట్లు)కు పెరిగాయి. ఈ రంగంలో అంతర్జాతీయంగా భారత్ వాటా 2018 నాటికి 6.45 శాతంగా ఉంటే, 2023 నాటికి 12.59 శాతానికి పెరిగింది. 2018లో పెట్రోలియం ఉత్పత్తుల పరంగా ఐదో అతిపెద్ద దేశంగా ఉండగా, 2023 నాటికి మూడో అతిపెద్ద ఎగుమతిదారుగా అవతరించింది. ప్రీషియస్, సెమీ ప్రీషియష్ (విలువైన రాళ్లు) స్టోన్స్ ఎగుమతుల పరంగా 2018 నాటికి భారత్ వాటా 16.27 శాతం కాగా, 2023 చివరికి 36.53 శాతానికి పెరిగింది. ఈ విభాగంలో అంతర్జాతీయంగా భారత్ నంబర్1 స్థానానికి చేరింది. 2023లో 1.52 బిలియన్ డాలర్ల విలువైన తర్నాలను భారత్ ఎగుమతి చేసింది.

# ప్రాణాలు తీసిన ఫ్లెక్సీలు.. నలుగురు స్పాట్ డెడ్




అమరావతి : ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్ తో నలుగురు యువకుల ప్రాణాలు కోల్పోయారు.. విగ్రహావిష్కరణ ఇప్పటికే వివాదాస్పదం కాగా.. విగ్రహావిష్కరణ రోజునే విషాదం మిగిల్చింది. విద్యుత్ షాక్ నలుగురిని విగత జీవులుగా మార్చింది. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో ఈ రోజు తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.. అయితే, గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఆది నుండి వివాదాల మయమైంది. ఇరు వర్గాల మధ్య ఘర్షణకు కారణమైంది.. చివరికి జిల్లా కలెక్టర్, ఆర్డీవో వంటి ఉన్నతాధికారుల చొరవతో సమస్య తీరింది. ఎట్టకేలకు సోమవారం విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేసుకున్నారు నిర్వాహకులు. ఈ ఏర్పాట్లే నలుగురి ప్రాణాలను బలిగొంది. భారీ ఏర్పాట్ల నేపథ్యంలో ఫ్లెక్సీలు కడుతున్న నలుగురు యువకులకు కరెంట్ షాక్ తగలడంతో స్పాట్‌లోనే మృతిచెందారు.. మృతులను బొల్లా వీర్రాజు (25), కాశగాని కృష్ణ (23), పామర్తి నాగేంద్ర (25), మారిశెట్టి మణికంఠ పెద్దయ్య(29)గా గుర్తించారు.. ఘటనా స్థలంలోనే నలుగురు యువకులు మృతిచెందడంతో విషాదచాయలు అలుముకున్నా యి.. మరో వ్యక్తి కోమటి అనంత రావు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని హుటాహుటిన తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం తెల్లవారుజాము 3 గంటలకు జరిగిన ఈ ఘటనతో గ్రామంతో పాటు యావత్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# గాజా కీలక దస్త్రాలు లీక్.. ఇజ్రాయెల్ రాజకీయాలను కుదిపేస్తోన్న వ్యవహారం



న్యూఢిల్లీ : హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌లను అంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వాన్ని..గాజా కీలక దస్త్రాల లీకేజీ వ్యవహారం కుదిపేస్తోంది. ప్రధాని సన్నిహితులే ఈ రహస్య సమాచారం లీక్ చేశారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దేశ భద్రతా పరమైన అత్యంత రహస్య సమాచారాన్ని పీఎంఓలో పనిచేస్తోన్న అధికారిక ప్రతినిధి ఎలిఫెల్డ్‌స్టెయిన్ చేరవేశారని పేర్కొన్నాయి. భద్రతా సంస్థల్లో పనిచేస్తోన్న మరో ముగ్గురికి కూడా దీనితో సంబంధం ఉందని అనుమానిస్తున్నారు. అయితే వారి పేర్లు మాత్రం వెల్లడించలేదు. బందీలను విడిపించే ప్రక్రియకు దీనివల్ల తీవ్ర ఆటంకం కలిగిఉండొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంతో బందీల కుటుంబాలు నెతన్యాహు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాయి. నెతన్యాహు మాత్రం తమ కార్యాలయంలో ఎలాంటి తప్పు జరగలేదని చెప్తున్నారు. మీడియాలో వచ్చిన వార్తల వల్లే ఈ లీకేజీ గురించి తనకు తెలిసిందని వెల్లడించారు. సెప్టెంబర్‌లో హమాస్ చెరలోని ఆరుగురు బందీల మృతదేహాలను దక్షిణ గాజాలోని రఫాలో గుర్తించిన విషయం తెలిసిందే. బందీల మృతి వార్త.. ఇజ్రాయెల్‌లో అలజడి రేపింది. ప్రధాని నెతన్యాహుపై విపక్షాలు, బందీల కుటుంబాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోవడానికి నెతన్యాహుయే కారణమని ఆరోపించాయి. ఆ తర్వాత కొద్దిరోజులకే ఆ కీలకపత్రాల సమాచారం యూరోపియన్ మీడియా సంస్థలో ప్రచురితమైంది. అందులో హమాస్ చర్చల వ్యూహాన్ని వెల్లడించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం మధ్యవర్తులు యూఎస్, ఖతర్, ఈజిప్టు చర్చల్లో తలమునకలై ఉన్న సమయంలో అది వెలుగులోకి వచ్చింది. గత ఏడాది అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్ పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1200 మంది ప్రాణాలు కోల్పోయారు.. 251 మందిని మిలిటెంట్ సంస్థ బందీలుగా తీసుకెళ్లింది. దాంతో ఇజ్రాయెల్ మొదలుపెట్టిన ప్రతిదాడుల్లో గాజాలో 43వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో కొందరు బందీలు విడుదల కాగా.. ఇంకా 101 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే పలు ఘటనల్లో కొందరు బందీలు మృతి చెందారు. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నారని ఇజ్రాయెల్ మీడియా సంస్థ ఒకటి వెల్లడించింది. నెతన్యాహు బందీల జీవితాలతో జూదం ఆడుతున్నారని మరో మీడియా సంస్థ తీవ్ర ఆరోపణలు చేసింది.

# తెలుగు రాష్ట్రాలకు గొప్ప వరాలు ఇస్తున్న మోడీ.. లిస్ట్ లో ఏమేం ఉన్నాయంటే?



అమరావతి : కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలైంది. మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమం చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించింది. ఇందులో భాగంగా తాజాగా మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టింది. పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంచాలని నిర్ణయించింది. దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం చేసింది. విజన్ 20247లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులతో ఏపీతోపాటు తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది.

**నూతన ప్రణాళికలివీ..**

కేంద్రం తాజాగా ఖరారు చేసిన హైస్పీడ్ కారిడార్లలో ఏపీ-తెలంగాణ మీదుగా పలు ప్రాజెక్టులకు స్థానం కల్పించింది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో రోడ్లను విస్తరించడంతోపాటు అంతర్గత రోడ్ల అనుసంధానానికి నిధులు కేటాయించింది. కేంద్రం ఖరారు చేసిన హై స్పీడ్ కారిడార్లలో ఏపీకి 9, తెలంగాణకు 6 ప్రాజెక్టులు దక్కాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయను న్నారు. వీటిని రెండు దశల్లో పూర్తి చేయాలని కేంద్రం భావి స్తోంది.

**తెలుగు రాష్ట్రాలకు ఇవీ..**

ఇక కేంద్ర హైస్పీడ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంచాలపై కసరత్తు పూర్తి చేశారు. అయితే అధికారికంగా ఈ ప్రాజెక్టు రూట్ మ్యాప్‌తోపాటు భూ సేకరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులక సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తంగా దాదాపు 60 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికలపై కసరత్తు సాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. అదేవి ధంగా నాగపూర్ - హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరా బాద్-విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేశారు.

**పోర్టు కనెక్టివిటీ**

పోర్టు కనెక్టివిటీల్లో ఏపీకి ప్రాధాన్యం దక్కింది. అందులో హైదరాబాద్ - బెంగళూరు ప్రతిపాదించిన మార్గం ఏపీలో 261 కి.మీ వరకు ఉంటుంది. ఖరగ్‌పూర్-కటక్-విశాఖపట్నం మార్గం ఒడిశా మీదుగా ఏపీ వరకు వస్తుంది. చౌటుప్పల్ ఎన్‌హెచ్-65 నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధమైంది. ఏపీ పరిధిలో 335 కిలోమీటర్ల మేర అతిపెద్ద హైస్పీడ్ కారిడార్ వైజాగ్-కాకినాడ-రామేశ్వరం-విజయవాడ-గుంటూరు-ఒంగోలు వరకు ఏర్పాట దిశగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కాకినాడ పోర్టునుంచి ఉప్పాడ బీచ్, నెల్లూరు సిటీ నుంచి కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టు నుంచి తంగలం, సూళ్లూరిపేట-మోమిడి వరకు రోడ్ల ఏర్పాటుకు ఆమోదం లభించే అవకాశం ఉంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Nitish Kumar signals BJP, 'Thus far and no further'

Bihar Chief Minister Nitish Kumar is a cool customer. The Janata Dal (United) (JDU) leader, who has created a record by being sworn in nine times as Bihar chief minister, knows how to say things, and when they will have the maximum impact.Not amused by controversial Bharatiya Janata Party (BJP) leader and Union Minister Giriraj Singh's recent actions, Kumar has made his displeasure known subtly but firmly to underline that he was the undisputed leader of the state, and nothing should be done to jeopardise it by those who claim to be the allies.Therecent meetingof the National Democratic Alliance (NDA) in Bihar was intended to convey to the BJP high command that experiments like Singh's Hindu Swabhiman Yatra were not conducive to the health of the coalition."Whether we get the Muslim vote or not, communal harmony should be maintained at all costs", Kumar said, implying that Singh's yatra was an out-and-out attempt to communalise Bihar.It was aimed at polarising the Hindus on the lines of Uttar Pradesh, where it is slowly losing steam. So, the BJP using such experiments is the refrain in political circles.Despite being in power for nearly 20 long years, Kumar has been able to send home the message that he is a secular leader. This is notwithstanding the off and on alliance with the BJP. This helps him in getting an added space and virtually keeps the BJP on tenterhooks.The BJP's rationale looks simple. If Kumar wants to retain the goodwill of the minorities by his secular card, the BJP wants to polarise the Hindus in the caste-dominated Bihar and enlarge its footprint in a state known for the politics of social justice.An ambitious Singh who is not looked upon favourably by the Muslims for his communal statements has also failed to gain enough traction among the Hindus.With thepassing away of Sushil Modi, the BJP in Bihar has become faceless, and Singh's attempt is to fill in the gap. Sushil Modi was always seen as Kumar's deputy and once the BJP decided to focus on building the party in Bihar, he was moved to Delhi a few years ago.While everything looks well on the face of it, Kumar is seeking to keep the BJP off balance, indicating that any political misadventure will boomerang.Kumar's action is significant as it comes ahead of the Assembly polls scheduled by the end of 2025. He knows that the BJP needs to be kept under check whatever might be the results from the Assembly polls in Maharashtra and Jharkhand. He also knows that the BJP will become more aggressive if it fares better in these polls; thus, offence is the best part of defence.This time Kumar is in a more comfortable position because he is the vital 'crutch' to Prime Minister Narendra Modi's government, after the BJP failed to secure a majority in the Lok Sabha polls.Kumar knows that the BJP has been impatient for long to dominate the politics of Bihar despite several failures. The world's largest party would not have had any truck with him again early this year after Home Minister Amit Shah's categorical statement that the BJP will not touch Kumar with a bargepole. "Enough of 'Aaya Ram, Gaya Ram, the BJP's doors are closed forever for Nitish Kumar," he had said early last year.Kumar might be a fading star but wants to be the leader on his home turf, taking advantage of the delicate political situation where rival sides cannot reach the winning post by antagonising him. He seems unconcerned about the 'Paltu Ram' tag, and believes in the idea that one bird in the hand is worth two in the bush.Kumar would be aware that Singh's venture into Bihar's politics was not possible without the tacit support of Shah, if not Modi, to change the status quo ante in Bihar. There has been speculation that the BJP could win over the dozen odd JD(U) MPs, leaving Kumar high and dry. The BJP might not yet to it, at least not until the Assembly polls because currently it is 'faceless' in the state, and poaching before the state polls could backfire for the BJP in Bihar.Closer to the Bihar Assembly polls, the NDA allies will have to decide who will lead the coalition in the state. By exiting the I.N.D.I.A. bloc when he was not made the face of it, Kumar has showed that he prefers to be projected as the leader. The BJP will be cognisant of this demand.The Patna NDA meet is significant because it has set the cat among the pigeons and is a clear sign that the tension between the BJP and JD(U) will only increase from here on.

# Assam Rifles Seizes Illegal Areca Nuts Worth Rs 2.4 Crore in Manipur

In a major crackdown on cross-border smuggling, Assam Rifles seized a massive consignment of 350 sacks of illegal areca nuts valued at approximately Rs 2.4 crore in Manipur. According to an official press release, the operation took place on November 1 in the Khuga village of Churachandpur district.Acting on specific intelligence, Assam Rifles personnel intercepted a convoy at a vehicle check post in Khuga around 2 a.m. The convoy, which consisted of three goods carrier trucks and a Tata DI vehicle, was attempting to transport the smuggled goods.Upon inspection, it was discovered that the vehicles were carrying 350 sacks of illegal areca nuts, concealed beneath covers and cartons.The Assam Rifles' statement read, "On November 1, three goods carrier trucks and one Tata DI loaded with illegal areca nuts tried to cross Khuga village at around 2 a.m. Acting on specific input, Assam Rifles intercepted the convoy at the vehicle check post and uncovered 350 sacks of illegal areca nuts hidden beneath covers and cartons."All four vehicles have been detained, and after a joint interrogation by Assam Rifles and the Manipur Police, the vehicles and the seized consignment were handed over to the Divisional Forest Officer of Churachandpur for further investiga-



# AI Nostradamus' shocking predictions for US elections: Post poll violence, Ivanka Trump's rise

Just days ahead of the US Presidential elections, ChatGPT, a generative artificial intelligence chatbot, pretended to be AI Nostradamus and made a slew of shocking predictions for the race to the White House.Notably, after numerous prompts by The Sun, US, the AI bot said neither Donald Trump nor Kamala Harris would take the win.

Who will win?

The AI Nostradamus said 'a dark horse would rise from the shadows to take power.'The AI mystic predicted: "But in the final hour, a twist unforeseen, neither may claim the throne of serene. A name unspoken in many a tale will rise to power, beyond the pale. Though Trump and Kamala shall fight with might, another will lead, emerging from the night," the report said.

Post-election violence predicted


The AI Nostradamus also made some chilling predictions regarding post-poll violence which eerily echoes January 2021 Capitol Hill violence after Trump's defeat in 2020 US polls.The bot said: "The eagle's land, torn by division, will see unrest, born of derision. Protests, marches, and rallies loud, shall stir beneath a darkening cloud."In cities bright, where freedom's flame burns, conflict shall arise, as the wheel of fate turns. Sparks of violence, in pockets and streets, will challenge the peace where two sides meet."US Elections: What are swing states? Here's who leads in the key election battlegrounds

What's in store for Trump?

The online mystic warned the former President would not go down without a fight if he lost the battle. The bot said: "With defiance strong and voice still loud, he'll rally his followers, a steadfast crowd. Legal battles, a looming storm, will swirl around him in relentless form. Though the seat of power may not be his, his influence shall not cease to fizz. In the courts of law, where justice is weighed, he may find his steps delayed. Yet even here, with chains that bind, his legacy will endure in the minds."This prediction echoes Trump's fight for Georgia in the 2020 election. Trump's allies took to courts to challenge his tight defeat by just 12,670 votes. Trump refused to concede defeat and made allegations of electoral fraud. Republicans filed lawsuits in Georgia.

Ivanka to succeed Trump?

The AI bot predicted his Trump's daughter Ivanka take over his political reign.The bot said: "Ivanka, the daughter of grace and fame, shall carry forward the family name. With poise and power, she will stand, seeking to lead the mighty land.



What's on the cards for Harris?

The AI bot gave Harris hope, even she ends up losing the election and that she will still fight for causes.It said: "Should the star of Kamala fade from sight, And the crown of power elude her light, she will not retreat into the past, but rise again, her resolve steadfast. Her name, though spoken in defeat, shall echo still in halls elite. From the ashes of loss, she will climb, her influence growing with the passage of time."Will America get its first woman president, or will Donald Trump secure a second term as president? The world is watching with bated breath as the US heads into a closely contested and highly polarised presidential election.

# Jaishankar recalls PM Modi's question on ties with Australia that left him 'speechless': 'I had no answer'

External affairs minister S Jaishankar on Sunday recalled a question from prime minister Narendra Modi in 2014 that left him 'speechless.'"He asked me, 'Explain to me why hasn't our relationship with Australia developed?' It has everything going for it. There is a language, shared culture, and tradition, and yet somehow, something is not happening," Jaishankar told the Indian community in Brisbane, Australia's third-largest city, on Sunday.Jaishankar, who was India's ambassador in the United States at the time, admitted he found himself 'without an answer' to PM Modi, who was just months into his first term and in June this year, won a third straight term.Meanwhile, the ex-foreign secretary also said bilateral ties between the two countries evolved in the past 10 years because of the 'great efforts' of people from both sides."This didn't happen on auto-pilot. People, on both ends, made great efforts to build it," Jaishankar remarked.Further, the External Affairs Minister attributed the progress in India-Australia relations to four 'key' factors: the prime minister, the Australian government, global dynamics, and the contributions of the Indian diaspora in Australia."I want to highlight how much this relationship has changed in the last decade. There are four reasons. One is PM Modi, two Australia, three the world, and the fourth is all of you. That is why we have come a long way," he stated.The minister is on a five-day visit to Australia till November 7, during which he will inaugurate India's consulate in Brisbane, its fourth in the country, on Monday.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ స్పోర్ట్స్





రాయల్ సినిమా

## మా నాన్న నుంచి అలాంటి ప్రశంసలు ఎప్పుడూ రాలేదు : రచిన్ రవీంద్ర



భారత్ ను టెస్టుల్లో స్వదేశంలోనే మట్టి కరిపించి న్యూజిలాండ్ షాకిచ్చింది. తొలిసారిగా టీమ్‌ఇండియాపై 3-0 తేడాతో సిరీస్‌ను గెలిచి కివీస్ చరిత్ర సృష్టించింది. ఈనేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. కివీస్ ఆల్‌రౌండర్, భారత మూలాలున్న రచిన్ రవీంద్ర .. ఈ చారిత్రక విజయంపై స్పందించాడు. ఈసందర్భంగా తన తండ్రి పంపిన ఓ టెక్ట్స్ మెసేజ్‌ను పంచుకున్నాడు. టీమ్‌ఇండియాను వైట్‌వాష్ చేయగానే.. "నిన్ను చూస్తే గర్వంగా ఉంది" అంటూ మెచ్చుకున్నాడని తెలిపాడు. అయితే.. ఇలాంటి ప్రశంసలు తన తండ్రి నుంచి రావడం చాలా అరుదని పేర్కొన్నాడు. తాను క్రికెటర్‌గా ఎదగడానికి తన తల్లిదండ్రులు ఎంత కష్టపడ్డారో ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు."నీ పట్ల చాలా గర్వంగా ఉంది' అని మా నాన్న ప్రశంసించడాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మేం భారత్‌పై గెలవగానే ఇలాంటి మెసేజ్ రావడం ఎంతో ఆనందంగా అనిపించింది. నా కెరీర్ ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. నా కోసం ఉదయాన్నే మా నాన్న లేచి స్కూల్‌కు వెళ్లే ముందు రెండు గంటల పాటు నాకు బంతులు వేసేవాడు. ఇక మా అమ్మ స్కూల్‌కు రెడీ చేయడంతోపాటు ట్రైనింగ్‌కు వెళ్లేందుకు నన్ను సిద్ధం చేసేది. షరతులు లేని అలాంటి ప్రేమను నేను ఎప్పటికీ మరిచిపోను" అంటూ రచిన్ పేర్కొన్నాడు. చివరి టెస్టులో విజయం సాధించిన వెంటనే ముంబయిలోని వాంఖడే స్టేడియంలో తమ సంబరాలు ఎంతో ప్రత్యేకమైనవని రచిన్ పేర్కొన్నాడు. గతంలో ఎప్పుడూ తాను ఇలాంటి అనుభూతి చెందలేదని వివరించాడు. ఈ సిరీస్ విజయంలో రచిన్ కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. మూడు టెస్టుల్లో కలిపి ఆ జట్టు తరఫున అత్యధిక పరుగులు (256) చేశాడు. ఇందులో అతడి అత్యుత్తమ స్కోరు 134. ఇక 2021లో రచిన్ పోరాటంతోనే కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన టెస్టు డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే.

## ఆస్ట్రేలియాలో వార్మప్ మ్యాచ్‌లు.. జూనియర్లకు అత్యవసరం: గావస్కర్



బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ కోసం భారత్ మరికొన్ని రోజుల్లో ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. అయితే, భారత్ Aతో టీమ్‌ఇండియా వార్మప్ మ్యాచ్‌ను తొలుత బీసీసీఐ రద్దు చేసింది. సోషల్ మీడియా వేదికగా బీసీసీఐ నిర్ణయంపై కామెంట్లు వచ్చాయి. అక్కడి పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి అవకాశం కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు అభిమానులు చెబుతున్నారు. ఇదే అభిప్రాయాన్ని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కూడా వెల్లడించాడు. దీనిపై బీసీసీఐ పునరాలోచన చేయాలని సూచించాడు. సీనియర్లకు అవసరం లేకపోయినా.. కొత్త కుర్రాళ్లకు అక్కడి పరిస్థితులపై అవగాహన వచ్చేందుకు ఈ వార్మప్ మ్యాచ్‌లు ఉపయోగపడతాయని తెలిపాడు."ఆసీస్ పర్యటనలో వార్మప్ మ్యాచ్ ఉండాలని బలంగా కోరుకుంటా. టెస్టుల మధ్య వ్యవధి ఉన్నప్పుడు.. ఇలాంటివి చాలా ఉపయోగపడతాయి. సీనియర్లకు అవసరం లేకపోవచ్చేమో కానీ.. కుర్రాళ్లకు ఉండాల్సిందే. యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ వంటి యువ బ్యాటర్లకు అవసరం. కనీసం ఆస్ట్రేలియా Aలేదా అక్కడి రాష్ట్రస్థాయి జట్టుతోనైనా వార్మప్ ఆడే అవకాశాన్ని కల్పిస్తే బాగుంటుంది" అని గావస్కర్ వెల్లడించాడు. ఇప్పటికే భారత్ A జట్టు ఆస్ట్రేలియాలో ఉంది. సీనియర్ టీమ్ నవంబర్ 10న బయల్దేరే అవకాశం ఉంది. తొలి టెస్టు లేదా రెండు మ్యాచ్‌లకు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండకపోవచ్చు. ఇప్పటికే అభిమన్యు ఈశ్వరన్‌ను మరో ఓపెనర్‌గా తీసుకున్న సంగతి తెలిసిందే. కివీస్‌తో ఓటమి చవిచూసిన భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరే అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడు ఆసీస్‌పై 4–0 తేడాతో గెలవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ ఓడినా WTC ఫైనల్ అవకాశాలు తగ్గిపోతాయి.


### ఆసీస్ సిరీస్ మరీ కష్టం: హర్భజన్

"న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఓడిపోయాక భారత్‌పై ఒత్తిడి పెరగడం సహజం. ముమ్మందు ఆస్ట్రేలియా పర్యటనలో ఇంకా కఠిన సవాళ్లు ఎదురుకానున్నాయి. అయితే, లోపాలు బయటపడటం కూడా మంచిదే. తర్వాత సిరీస్‌లో మెరుగుపర్చుకొనేందుకు అవకాశం ఉంటుంది. స్పిన్‌ను ఆడటంలో భారత బ్యాటర్లు ఇబ్బందిపడ్డారు. చివరి మ్యాచ్ కూడా కేవలం మూడు రోజుల్లోనే ముగిసింది. ఇది టెస్టు క్రికెట్‌కు మంచిది కాదు. టెస్టు ఐదు రోజుల పాటు సాగి ఫలితం వస్తే ఆ మజానే వేరు. భారత బ్యాటర్లు ఇలా ఆడతారని ఎవరూ ఊహించి ఉండరు" అని భారత మాజీ క్రికెటర్ హర్భజన్‌సింగ్ వ్యాఖ్యానించాడు. కివీస్‌తో సిరీస్‌లో మాదిరిగా విరాట్, రోహిత్ ఆడితే ఆసీస్‌పైనా విజయం సాధించడం కష్టమేనని క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే తెలిపాడు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా వారిద్దరి గణాంకాలతో చేసి పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది.

### నిర్లక్ష్యమని చెప్పలేం: సంజయ్ మంజ్రేకర్


కివీస్‌తో మూడో టెస్టులో కెప్టెన్ రోహిత్ శర్మ ఇంకాస్త సమయం క్రీజ్‌లో ఉంటే బాగుండేదన్న అభిప్రాయం అభిమానుల్లో ఉంది. నిర్లక్ష్యంగా ఆడటం వల్లే ఓటమి ఎదురైందనే కామెంట్లూ వచ్చాయి. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మాత్రం వాటిని కొట్టిపడేశాడు. "నేనెప్పుడూ రోహిత్ నిర్లక్ష్యంగా ఆడతాడని అనను. అతడు దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాలని చూస్తాడు. డిఫెన్స్‌పై అతడికి నమ్మకం తక్కువ. అందుకే, వేగంగా రన్స్ చేసి ప్రత్యర్థిపై ఒత్తిడి తేవాలని అనుకుంటాడు. ఈక్రమంలో కొన్నిసార్లు ఔట్ అవుతూ ఉంటాడు. డిఫెన్సివ్‌గా ఆడకపోవడమే రోహిత్ ప్రధాన సమస్య" అని మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.

## యాక్టర్‌గా ఫెయిల్.. డైరెక్టర్‌గా హిట్




సినిమా ఇండస్ట్రీలోకి ఏదో అవుదామని వచ్చి.. ఇంకోదే అయిపోయిన వాళ్లు చాలా మందే ఉన్నారు. ముఖ్యంగా యాక్టర్ అవ్వాలనుకుని డైరెక్టర్లు అయిన వాళ్లు కొందరు ఉన్నారు. అందులో యంగ్ అండ్ టాలెంటెడ్ గాయ్ వెంకీ అట్లూరి ఒకడు. అప్పుడెప్పుడో వచ్చిన 'జ్ఞాపకం' అనే సినిమాతో హీరోగా పరిచయం అయిన అతడు.. ఆశించిన రీతిలో గుర్తింపును మాత్రం దక్కించుకోలేకపోయాడు. హీరోగా ఎంట్రీ ఇచ్చిన తర్వాత వెంకీ అట్లూరి 'స్నేహ గీతం' అనే చిత్రంలో సైడ్ రోల్‌ను చేశాడు. కానీ, దీని తర్వాత అతడు మరోసారి వెండితెరపై కనిపించలేదు. దీనికి కారణం అతడు రైటర్‌గా, డైరెక్టర్‌గా మారడమే. 'కేరింత' అనే సినిమాకు సంభాషణలు ఇచ్చిన అతడు.. 'తొలి ప్రేమ'తో హీరోగా మారాడు. అది హిట్ కావడంతో అప్పటి నుంచి వరుసగా సినిమాలను తెరకెక్కిస్తూనే ఉన్నాడు. మిస్టర్ మజ్ను, రంగ్ దే అంతగా క్లిక్ కాలేదు. కానీ సార్ తో బిగ్ హిట్ కొట్టేశాడు. వెంకీ అట్లూరి తాజాగా దుల్కర్ సల్మాన్‌తో 'లక్కీ భాస్కర్' అనే సినిమాను చేసిన విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్లపై దీన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. అలా దీపావళి కానుకగా దీన్ని అక్టోబర్ 31వ తేదీన విడుదల చేయగా.. దీనికి పాజిటివ్ టాక్ కూడా సొంతం అయింది. అలాగే, పబ్లిక్ నుంచి మంచి స్పందన రావడంతో వసూళ్లు బాగా లభిస్తున్నాయి. డబ్బు ప్రధానంగా సాగే కథాంశంతో రూపొందిన 'లక్కీ భాస్కర్' చిత్రం సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతూ టార్గెట్‌ను రీచ్ అయ్యే దిశగా వెళ్తోంది. దీంతో చిత్ర యూనిట్ తాజాగా సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. దీనికి సినిమా బృందంతో పాటు దర్శకులు నాగ్ అశ్విన్, హను రాఘవపూడి కూడా గెస్టులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో 'లక్కీ భాస్కర్' డైరెక్టర్ వెంకీ అట్లూరి ఓ ఊహించని విషయాన్ని పంచుకున్నాడు. 'లక్కీ భాస్కర్' సక్సెస్ మీట్‌లో వెంకీ అట్లూరి మాట్లాడుతూ... 'నేను యాక్టర్‌గా ఉన్నప్పుడు అంటే 2008లో చంద్రశేఖర్ ఏలేటి గారి సినిమా కోసం అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్న హను రాఘవపూడి గారికి ఆడిషన్ ఇచ్చాను. ఆ తర్వాత లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ మూవీ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్న నాగ్ అశ్విన్‌కు ఆడిషన్ ఇచ్చాను. అలాంటి నేను ఇప్పుడు వాళ్లతో సమానంగా ఈ స్టేజ్ మీద నిల్చున్నాను. ఇది చెప్పడానికి నేనెంతో గర్వపడుతున్నాను. అంతేకాదు, మేము ముగ్గురమూ దుల్కర్ సల్మాన్ గారితో సినిమాలు చేసి హిట్ కొట్టాము' అంటూ చెప్పుకొచ్చాడు. దీంతో అతడు చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అదే సమయంలో ఒకవేళ అప్పుడు వెంకీ అట్లూరి ఆడిషన్ నచ్చి ఉంటే ఇప్పుడు డైరెక్టర్‌గా కాకుండా హీరోగానే కంటిన్యూ అయ్యేవాడు అని చాలా మంది చెప్పుకుంటున్నారు. అలాగే, అసలు వెంకీ అట్లూరి ఏ సినిమాలకు ఆడిషన్ ఇచ్చాడు? ఎందుకు సెలెక్ట్ కాలేదు? అని కూడా పలు ప్రశ్నలు వస్తున్నాయి.

## చీరకట్టులో బాపుబొమ్మలా కావ్య థాపర్




టాలీవుడ్ లో కమర్షియల్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తోన్న ముద్దుగుమ్మ కావ్య థాపర్. రీసెంట్ గా ఈ బ్యూటీ గోపీచంద్ 'విశ్వం' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే కావ్య థాపర్ కి టైం సరిగా కలిసి రావడం లేదని చెప్పొచ్చు. అందుకే స్టార్ హీరోలతో మూవీస్ చేస్తోన్న బ్యాక్ టూ బ్యాక్ డిజాస్టర్స్ అందుకుంటుంది. కావ్య థాపర్ హీరోయిన్ గా నటించిన 'ఈగల్', 'ఊరు పేరు భైరవకోన', 'డబుల్ ఇస్మార్ట్', 'విశ్వం' ఈ ఏడాది రిలీజ్ అయ్యాయి. అయితే ఈ సినిమాలన్నీ డిజాస్టర్ అయ్యాయి. సినిమాలలో గ్లామర్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్న కూడా కావ్య థాపర్ కి ఏ మాత్రం కలిసి రాలేదని చెప్పాలి. అయితే ఈ సినిమాలు ఫ్లాప్ అయిన కావ్య థాపర్ ఇండస్ట్రీలో అందరి దృష్టిలో పడింది. దీంతో టైర్ 2 హీరోలకి ఆమె ఛాయస్ గా మారింది. ఆమె మరికొన్ని కమర్షియల్ సినిమాలకి కూడా హీరోయిన్ గా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే టాక్ వినిపిస్తోంది. డిజిటల్ ఎంట్రీ కూడా ఇచ్చిన కావ్య థాపర్ 2023లో విజయ్ సేతుపతి ఫర్జీలో నటించింది. ఈ సిరీస్ కి మంచి టాక్ వచ్చింది. ఇదిలా ఉంటే కావ్య థాపర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ తో పాటు గ్లామర్ ఫోటోలని కూడా కావ్య థాపర్ ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తాయి. ఎప్పుడు గ్లామర్ అవుట్ ఫిట్స్ తో కనిపించే కావ్య థాపర్ సడెన్ గా చక్కనైన చీరకట్టులో మెస్మరైజ్ చేసే ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. వైట్ కలర్ చీరలో ఆమె అచ్చమైన తెలుగమ్మాయిలా, అందమైన బాపు బొమ్మలా ఉందనే మాట వినిపిస్తోంది. నెటిజన్లు కూడా కావ్యా థాపర్ ఫోటోపై ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ట్రెడిషనల్ స్టైల్ క్యారెక్టర్ కావ్య థాపర్ కి పడితే కచ్చితంగా ఆకట్టుకుంటుందని అనుకుంటున్నారు. ఒక్క సినిమాతో కమర్షియల్ బ్రేక్ పడితే ఆమె టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోతుందని అంటున్నారు. ఈ ఏడాది ఆమెకి ఏ విధంగా కలిసి రాలేదు. వచ్చే ఏడాది అయిన కావ్య థాపర్ కెరియర్ ని టర్న్ చేసే సినిమా పడుతుందేమో వేచి చూడాలి.

## మైసూర్ నుంచి చరణ్ మొదలెడుతున్నాడా?



గేమ్ ఛేంజర్ షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. అయితే రామ్ చరణ్ ఇంకా ఆర్సీ -16 షూటింగ్ మొదలు పెట్టలేదు. గేమ్ ఛేంజర్ షూట్ పూర్తి చేసిన నాటి నుంచి ఎలాంటి వెకేషన్లకు వెళ్లకుండా హైదరాబాద్ లో సొంత పనుల్లో బిజీ అయ్యారు. డాడ్ కి వివిధ రకాల అవార్డులు.. రివార్డులు రావడంతో? ఆ క్షణాల్ని స్వయానా చూస్తూ ఆస్వాదిస్తున్నాడు. మరి ఆర్సీ 16 షూటింగ్ ఎప్పటి నుంచి మొదలు పెడుతున్నారంటే? తాజాగా ఆ విషయం వెలుగులోకి వచ్చింది. ఈనెల 22 నుంచి రెగ్యులర్ షూటింగ్ మైసూరులో మొదలవుతుందని సమాచారం. దాదాపు 15 రోజుల పాటు నాన్ స్టాప్ గా అక్కడే షూటింగ్ చేస్తారు. ఇందులో రామ్ చరణ్ సహా కీలక నటులంతా పాల్గొంటారు. అయితే ఈ షెడ్యూల్ జాన్వీ కపూర్ జాయిన్ అవుతుందా? లేదా? అన్నది ఇంకా క్లారిటీ రాలేదు. అలాగే అక్కడ తెరకెక్కించే సన్నివేశాలు ఎలాంటి దన్నది బయటకు రాలేదు. దర్శకుడు బుచ్చిబాబు ప్రస్తుతం ఆ షెడ్యూల్ కి సంబంధించిన పనుల్లోనే బిజీగా ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కొన్ని నెలల క్రితమే ప్రారంభించిన సంగతి తెలిసిందే. కానీ గేమ్ ఛేంజర్ షూటింగ్ అనుకున్న సమయానికి పూర్తికా కపోవడంతో చరణ్ డేట్లు ఇచ్చే ప్లానింగ్ మారింది. దీంతో ఆర్సీ 16 షూటింగ్ కూడా డిలే అయింది. ఎట్టకేలకు 22 నుంచి షురూ చేస్తున్నారు. 15 రోజుల షూట్ అనంతరం ఆ షెడ్యూల్ కి కొనసాగింపు గా హైదరాబాద్లోనూ షూటింగ్ నిర్వహిస్తారని తెలిసింది. అంటే చరణ్ 22 నుంచి మళ్లీ బిజీ. వచ్చే ఏడాది ముగింపు కల్లా ఈ సినిమా రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. అన్ని పనులు అనుకున్న విధంగా జరిగితే అది సాధ్యమవుతుంది. లేదంటే 2026లోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చేది.

## తాప్సీ అక్కడ సొంత దుకాణం అందుకే పెట్టిందా?



సాధారణంగా హీరోయిన్లను ఎవరు ఎంపిక చేస్తారు? అంటే ఠక్కున దర్శకులని చెబుతాం. ఏ ఇండస్ట్రీలో నైనా దర్శకుడు తాను రాసుకున్న పాత్రకు ఏ హీరోయిన్ అయితే బాగుంటుందో? పూర్తి అవగాహన అతడికే ఉంటుంది కాబట్టి నచ్చిన వాళ్లను ఎంపిక చేసారు. అయితే ఎంపిక చేసేముందు హీరోని మాత్రం కొంత మంది దర్శకులు తప్పక సంప్రదిస్తారు. ఫలానా భామని తీసుకుంటున్నామని..తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నామని తమ అభిప్రాయాన్ని పంచుకుంటారు. అవసరం మేర అప్పుడు హీరో కూడా తాను ఏదైనా సజెస్ట్ చేయాలనుకుంటే చేస్తారు. అంతిమంగా హీరోయిన్ ఎంపిక అన్నది దర్శకుడిపైనే ఉంటుంది. సౌత్ ఇండస్ట్రీలో దాదాపు ఇదే విధానం కనిపిస్తుంటుంది. కానీ బాలీవుడ్ మాత్రం అందుకు భిన్నంగా ఉంటుందని తాప్సీ సంచలన ఆరోపణలు చేసింది. బాలీవుడ్ లో హీరోయిన్లను ఎంపిక చేసేది దర్శకులు కాదు..హీరోలంటూ ఆరోపించింది. తమకు నచ్చిన వారిని వారే స్వయంగా ఎంపిక చేస్తారని అంది. తమ సినిమాలో హీరోయిన్ గా ఎవరు నటించాలన్నది అందులో నటించే హీరోనే డిసైడ్ చేస్తాడు. కొంత మంది హీరోలు ట్రెండింగ్ లో ఉన్న వారిని తీసుకుంటారు. మరికొంత మంది తమని డామినేట్ చేయని వాళ్లను తీసుకుంటారు. హీరోయిన్ ఎంపిక అంటే అంత ఈజీ కాదక్కడ. చాలా విషయాలు పరిగణలోకి తీసుకుని ఎంపిక చేస్తారు అంది. దీంతో తాప్సీ మాటల్ని బట్టి ఎంపిక విషయంలో ఈ అమ్మడు కూడా అక్కడ ఈ రకమైన వివక్షకు గురైనట్లు కనిపిస్తుంది. టాలీవుడ్ ని వదిలి వెళ్లిన తర్వాత అమ్మడు బాలీవుడ్ సినిమాలే చేస్తోంది. వచ్చిన అవకాశాలు కూడా సొంతం చేసుకుంటుంది. సొంతం నిర్మాణ సంస్థను కూడా స్థాపించింది. ఇందులో కొన్ని సినిమాలు కూడా నిర్మించింది. అయితే నిర్మాణ సంస్థ స్థాపన వెనుక మరో కారణం కూడా తాజాగా తాప్సీ మాటల్ని బట్టి వెలుగులోకి వస్తోంది. ఎవరూ అవకాశం ఇవ్వకపోతే తన సినిమాలో తానే నటించాలని సొంత సంస్థని స్థాపించింది అనే అంశం తెరపైకి వస్తోంది.

## వీరమల్లుకి పోటీగా ఆ ఇద్దరు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పీరియాడిక్ జోనర్ లో చేస్తోన్న 'హరిహర వీరమల్లు' షూటింగ్ చివరి దశలో ఉంది. క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ మూవీ షూటింగ్ మూడేళ్ళ క్రితం మొదలైంది. అయితే పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యాచరణ కారణంగా ఈ మూవీ చాలా సార్లు వాయిదా పడింది. దీని తర్వాత స్టార్ట్ చేసిన 'వకీల్ సాబ్', 'భీమ్లా నాయక్' రిలీజ్ అయిపోయాయి. 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి చేసే పనిలో ప్రస్తుతం పవన్ ఉన్నారు. జ్యోతికృష్ణ ఈ పెండింగ్ షూట్ మొత్తం ఫినిష్ చేస్తారంట. పోస్ట్ ప్రొడక్షన్ దశలో క్రిష్ ఈ సినిమా కోసం మళ్ళీ వస్తారని తెలుస్తోంది. 2025 మార్చి 28న 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ చేస్తామని నిర్మాత ప్రకటించారు. ఇప్పటికే ఈ మూవీకి 200 కోట్ల బడ్జెట్ దాటిపోయినట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న 'VD 12' మూవీ కూడా మర్చి 28న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. అయితే 'హరిహర వీరమల్లు' రిలీజ్ కన్ఫర్మ్ చేయడంతో 'VD 12' వాయిదా వేసినట్లు తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ కి సోలో రిలీజ్ డేట్ దొరికే అవకాశం లేదని టాక్ వినిపిస్తోంది. దీనికి కారణం అదే టైంలో ఇతర భాషలలో సినిమాలు రిలీజ్ అవుతూ ఉండటం. మలయాళీ నుంచి మోహన్ లాల్ హీరోగా తెరకెక్కుతోన్న 'లూసిఫర్' సీక్వెల్ 'L2: ఎంపురన్' మార్చి 27న రిలీజ్ కాబోతోంది. దీంతో పాటుగా హిందీలో సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'సికందర్' కూడా మార్చి 28న రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com